


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 23 జులై 2025 పేజీలు 8


# కేఎల్ఐ అధికారుల దౌర్జన్యం

- రైతుల పచ్చని పంట నాశనం
- ముందస్తు సమాచారం లేకుండా పత్తి పంట ధ్వంసం
- రాయిచెడులో రైతుల ఆగ్రహం
- రైతుల కష్టాన్ని బుల్డోజ్ తో ధ్వంసం చేసిన కేఎల్ఐ అధికారులు
- పంట తొలగింపు పై నష్టపరిహారం కొరకు రైతులు డిమాండ్

జెసిబితో పత్తి పంటను ధ్వంసం చేస్తున్న దృశ్యం





నిస్సాయ స్థితిలో ఏమి చేయలేక చూస్తున్న రైతులు

**ఉప్పునుంతల మేజర్ న్యూస్** :ఉప్పునుంతల మండలం రాయిచెడు గ్రామంలో కేఎల్ఐ (కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్) అధికారుల నిర్వాకంతో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు. రైతులైన ముచ్చర్ల బక్కయ్య, జూలూరి గోపాల్, ముచ్చర్ల వెంకటయ్య, ముచ్చర్ల లింగమయ్య, ఎత్తపు వెంకటయ్యలు సాగు చేసిన పచ్చని పత్తి పంటను అధికారులు ముందస్తు సమాచారం లేకుండా బుల్డోజర్‌తో ధ్వంసం చేశారు. కేఎల్ఐ డీ3 కెనాల్ నిర్మాణంలో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు మాట్లాడుతూ మూడు నెలలుగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులపై లక్షల రూపాయలు ఖర్చు చేసి, మరో మూడు నెలల్లో దిగుబడి రావాల్సిన పంటను అధికారులు ఒక్క రోజులో నాశనం చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినప్పటికీ, పంట తొలగింపుకు సంబంధించి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంపై రైతులు

2లో

బక్కయ్య రైతు రాయి చెడు ముందస్తు సమాచారం లేకుండా పంటను నాశనం చేశారు పంటకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నాను.



గోపాల్ రైతు రాయిచెడు పంటను ధ్వంసం చేయడం పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమే పంట పెట్టుబడి ఖర్చులు చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలి.



# నిరుద్యోగ యువత వృత్తి విద్య కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** యువతకు టాటా కన్సల్టెన్సీ ద్వారా ఆధునిక కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ప్రాంగణ నియామకాలు ఇచ్చే వృత్తి విద్యా కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.మంగళవారం వనపర్తి మండలం నాగవరం వద్ద ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ) కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి ఉత్తీర్ణత చెందిన యువతకు ఆయా రంగాల్లో ఆధునిక వృత్తి శిక్షణ ఇచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నుండి టాటా కన్సల్టెన్సీ తో ఒప్పందం చేసుకుని విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా టాటా కన్సల్టెన్సీ వారు ఆధునిక యంత్రాలు, పరికరాలతో అడ్వాన్స్ శిక్షణ కేంద్రాన్ని (ఎ .టి.సి) ఏర్పాటు చేస్తున్నారు. కోపా, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ వంటి కోర్సులతోపాటు ఆధునిక రోబోటిక్, ఎలక్ట్రిక్ వెహికల్ మెకానిక్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఆర్టిసిజమ్, అడ్వాన్స్ మెషీనింగ్ టెక్నీషియన్ వంటి మొత్తం 10 కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ప్రాంగణ నియామకాలు సైతం చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. వారం రోజుల్లో కొత్తగా ఐ.టి.ఐ కళాశాలల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడుతుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ కేంద్రంలో జరుగుచున్న తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. నూతన భవనం త్వరగా పూర్తి చేసి వచ్చే నెలలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అనంతరం వై.టి.సి కేంద్రం (ప్రస్తుతం మెడికల్ కళాశాల బాలుర వసతి గృహం) భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. భవనానికి ఏమైనా మరమ్మతులు అవసరం ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవనం ఆవరణలో ఒక కమ్యూనిటీ ఇంకుడు గుంత నిర్మించాలని అధికారులను ఆదేశించారు.పి.డి.డిఆర్డీఒ ఉమాదేవి, ఐ. టి.ఐ. కళాశాల ప్రిన్సిపాల్ కే. రమేష్ బాబు, వనపర్తి తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** అమ్మ దీవెనలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాసంక్షేమ పాలన కొనసాగిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా మంగళవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని సద్దలగుండు లో జరిగిన పోచమ్మ బోనాల పండుగకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికి సన్మానించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. “ప్రజలు సుఖశాంతులతో ఉండాలి, పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షం గా ఉండేలా దీవించాలని పోచమ్మ తల్లికి ఆయన ప్రార్థించారు. ప్రజా ప్రభుత్వానికి అమ్మవారు మరింత శక్తి ప్రసాదించాలని ఆయన పోచమ్మ తల్లిని కోరారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేట పీఏసీఎస్ గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని పీఏసీఎస్ గోదాం ను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలో ఉన్న యూరియా బస్తాల నిల్వను పరిశీలించారు. ఇంతవరకు పీఏసీఎస్ ద్వారా ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించారని ఆమె ప్రశ్నించగా, 54 వేల మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు వారి వారి పాస్ బుక్, ఎకరాలను బట్టి ఆధార్ కార్డు ద్వారా ఈ పాస్ మిషన్ ఆన్ లైన్ పద్ధతి ప్రకారం విక్ర యించినట్లు కార్యాలయ అధికారి పళ్ళ అశోక్ కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కేంద్రంలో పీ ఏ సీ ఎస్ కేంద్రం తో పాటు రెండు ప్రైవేటు ఆగ్రో కేంద్రాల్లో నూ యూరియా విక్రయాలు జరుగుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ కలెక్టర్ కు తెలిపా రు. మొత్తం జిల్లాలోని దామర గిద్ద, కోస్గి, మద్దూరు, గుండు మల్, ధన్వాడ, మరికల్, తీలే రు, నర్వ, ఉట్కూర్, మక్తల్, మాగనూర్, కృష్ణ మండలాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు యూరియా విక్రయ కేంద్రాల వివరాలను జాన్ సుధాకర్ వివరించారు. ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా ను రైతులకు విక్రయించినట్లు ఆయన వెల్లడించారు. అయి తే మక్తల్ నియోజకవర్గంలోనే 2 వేల మెట్రిక్ టన్నుల యూరి యా ను రైతులు కొనుగోలు చేశారని, అక్కడ వరి పంట సాగు ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇంకా ఆయా కేంద్రాలలో యూరి యా అందుబాటులో ఉందని ఆయన చెప్పారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. అయితే ఇతర వ్యాపారాలకు యూరి యా వినియోగిస్తున్నట్లు ఆరోపణలున్నాయని, యూరియా పక్క దారి పట్టకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకో వాలని,అలాగే సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల సహకా రంతో వ్యవసాయ అధికారు లతో విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని జాన్ సుధాకర్ ను ఆదేశించారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
23 జులై 2025

## కేఎల్ఐ అధికారుల దౌర్జన్యం

(మొదటిపేజీ తరువాయి)

మండిపడ్డారు. "కనీసం రెండు, మూడు రోజుల ముందైనా సమాచారం ఇస్తే, స్థానిక నాయకులు, ఎమ్మెల్యేతో చర్చించి పంటను కాపాడుకు నేవాళ్లం," అని రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. రైతుల పంటలను ఈ విధంగా చేయడం అన్యాయం," అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తమ పంట నష్టానికి తక్షణ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే, కాల్వ పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. అధికారులు సూచించిన అలైన్మెంట్ ప్రకారం పనులు చేపడితే తమకు అభ్యంతరం లేదని, కానీ ముందస్తు సమాచారం ఇవ్వకుండా పంటను నాశనం చేయడం సరికాదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్-శ్రీశైలం రహదారిపై బ్రిడ్జి నిర్మాణం పూర్తయితేనే కాల్వలకు నీరు పారే అవకాశం ఉందని, బ్రిడ్జి నిర్మాణం మొదలు పెట్టక ముందే పంటలను నాశనం చేయడం అన్యాయమని వారు పేర్కొన్నారు.

## పాలమూరు వెల్నెస్ సెంటర్‌లో తీవ్ర మందుల కొరత

- పట్టించుకోని జిల్లా మెడికల్ అధికారులు
- ఇబ్బందుల్లో రిటైర్డు ఉద్యోగులు, జర్నలిస్టు
- మందులు వెంటనే సరఫరా చేయాలి :
- రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** సూదురా ప్రయాణం..వయోబారం... వెరసి మందుల కొరత సమాధానం.. నో స్టాక్ చిట్టీలతో ఉసూరు "గత 5 నెలలుగా సాధారణంగా అందుబాటులో ఉండే తయిరాయిడ్ గోళీలు దొరికితే ఒట్టు. ఇక గతంలో ఇంచార్జ్ వివేకానంద కూడా వెళ్లిపోయారు. అక్కడే ఉండే డాక్టర్స్ చిట్టి మీద మందులు రాస్తున్నా, ఫార్మాసి దగ్గరకు వెళ్లేసరికి చిట్టీ ల మీద 'నొస్టాక్ ' అని రాస్తున్నారు. ఇదేంటని అడిగితే స్టాక్ రావడం లేదు అంటున్నారు. ఉమ్మడి జిల్లా నుండి వ్యయ, ప్రయాసాలా కోర్చి రైలు, బస్సు ల ద్వారా కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తే మందులు దొరక్క పోవడం తో ఉసురుమంటూ మౌనంగా వెళ్లిపోతున్నారు. గతంలో.. వెల్నెస్ సెంటర్ పాత డిఎం ఎచ్ ఓ లో దూరంగా ఉందని భావించి, ప్రభుత్వ సర్కారు దావఖానా ఆవరణలోకి తెచ్చారు. కానీ ఇప్పుడు మందుల కొరతతో రిటైర్డు ఉద్యోగుల / జర్నలిస్ట్ లకు దూర భారంగా మారింది. ఇక పట్టించు కోవాల్సిన జిల్లా మెడికల్ అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శ బలంగా ఉంది. మందుల సత్వరమే సప్లై చెయ్యాలి : రిటైర్డు ఉద్యోగులు/ జర్నలిస్ట్ ల కోసం సత్వరమే జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని మందులు సరఫరా చేసి అనారోగ్యం గా ఉన్న వెల్నెస్ సెంటర్ ను ఆరోగ్య సెంటర్ గా మార్చాలి అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ కోరారు.

## నేడు సి సి కుంట మండలానికి మంత్రి వాకిటి శ్రీహరి రాక

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్.** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమల అభివృద్ధి, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిలు బుధవారం మండలానికి రానున్నారు.ఉదయం 10 గంటలకు చిన్న చింతకుంట మండలము ఉంద్యాల గ్రామం లో మెయిన్ రోడ్డు నుంచి ఉంద్యాల తాండ వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొంటారని మండల కేంద్రంలో ఉదయం 10 .30గంటలకు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన సర్వ పల్లి రాధాకృష్ణ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని అనంతరం విద్యార్థులకు చెస్ బోర్డులను పంపిణీ చేయడం జరుగుతుందని అదేవిధంగా ఉదయం 11 గంటల 15 నిమిషాలకు శ్రీ కురుమూర్తి పుణ్యక్షేత్రానికి మంత్రితోపాటు ఎమ్మెల్యే లు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం తో పాటు శంకుస్థాపనల ను చేయనున్నట్లు దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి మండల విద్యాధికారి మురళీకృష్ణ తెలిపారు.

## సూర్య వార్తకు స్పందన



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల ఎ రి ది, లో ని దయావంతులవల్లి గ్రామానికి విద్యుత్ అవసరాలు తీరుస్తున్న ట్రాన్స్‌ఫార్మర్లల చుట్టూ చెట్ల పొదలు అల్లుకొని ప్రమాద భరితంగా ఉన్న విషయంపై సూర్య తెలుగు దినపత్రికలో సోమవారం ప్రచురుతమైన"ప్రమాదపుటంచున ట్రాన్స్‌ఫార్మర్లు"అనే కథనానికి విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి సోమవారం జాగ్రత్త చర్యలు చేపట్టారు.

# ఎన్నిక ఏదైనా ... గెలుపు బిజెపిదే కావాలి

### - స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన గెలుపు బిజేపిదే కావాలని కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ,జి ఎచ్ ఎం సి మాజీ మేయర్ బండా కార్తీక,రాష్ట్ర నాయకుడు సుంకినేని వెంకటేశ్వర రావు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన సాధించిన అభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని అన్నారు.మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రం లో జరిగిన బిజెపి జార్యశాల సమావేశం జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ అధ్యక్షతనజరిగింది.సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫ ల్యాలను ఎండగట్టి ఏ ఎన్నిక అయినా బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీ ల గారదితో 6 అబద్ధాలు 66 మోసాలతో అధికారంలోకివచ్చిందన్నారు.రైతు రుణ మాఫీ పూర్తి కాలేదు,ఏడాది అయినా రైతు బరోసా పూర్తిగా లేదని,మహా లక్ష్మి పేరుతో మహిళలను మోసం చేశారని అన్నా రు.అలాగే గృహజ్యోతి తో మహిళలను మోసం చేశార ని,వృద్ధులకు చేయూత అందించలేదని,యువత వికాసం మరిచారని సొంతిల్లు కలగానే మిగిలి పోయిందని కార్యకర్తలకే ఇళ్లు మంజూరు అవుతున్నాయని విమర్శిం చారు.అన్ని వర్గాల ప్రజలు రోడ్డున పడ్డారనీ అన్నారు.బి ఆర్ ఎస్,కాంగ్రెస్ దోచుకోవ డం లో ఆ రెండు పార్టీలు ఒక్కటేనని, అంతే కాకుండా పదేళ్లు బి ఆర్ ఎస్ కే.ట్యాక్స్ ఇప్పుడు కాంగ్రెస్ ఆర్ ఆర్ ట్యాక్స్లుల్లిస్తున్నదనివిమర్శించారు.అలాగేప్రజాస్వామ్యాన్ని పాతర వేశారని ప్రజలు వీరి పాలనలో భూమి, ఇళ్లు కోల్పోయారని.రాష్ట్రాన్ని అప్పుల కుప్పలు చేశారని ఆడబిడ్డలు ఆక్రందనలు చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వం సబ్ కావికాస్,సబ్ కా విశ్వాస్ నినాదంతో చేపట్టిన సంక్షేమ పథకాల ను,వక్ఫ్ బోర్డు రద్దుతో ముస్లింలకు ఏమి నష్టం లేద న్న విషయాన్ని ప్రజలకు వివ రించాలని బిజెపి గెలుపుకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ఆపరేషన్ సిందూర తో ప్రధాని నరేంద్రమోడీ పాకిస్తాన్ కు బుద్ది చెప్పడమే కాకుండా ప్రపంచ దేశాల్లో ఏకాకిని చేశారని అన్నా రు.కరోనా నాటి నుంచి పేద లు ఆకలితో అలమటించే పరిస్తిని దూరం చేస్తూ ఉచి తంగా ప్రతి ఒక్కరికీ 5 కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నా రని అన్నారు. అంతే కాకుం డా అనేక రంగాల్లో అభివృద్ధి నీ సాధించారని అన్నారు. వాటిని ప్రజలకు వివరిస్తూ సంస్థగతంగా పార్టీని మరింత పటిష్టం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియ ర్ నాయకులు కొండయ్య,పున్నం చంద్ ,పగుడాకుల శ్రీనివాసులు, ప్రతాప్ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి,గోవర్ధన్ గౌడ్,వెంకట్ రాములు,రవికుమార్ రాష్ట్ర,జిల్లా,మండల పదాది కారులు,మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టి వేధించే వారిని వదిలిపెట్టం : మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి




**పెద్దకొత్తపల్లి, (మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని పీఎంఆర్ గార్డెన్ లో భారత రాష్ట్ర సమితి విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు గణేష్ రావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 6 గ్యారంటీలను అమలు చేయడం చేతకాని ప్రభుత్వం ప్రశ్నించే కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి గొంతు నొక్కాలని చూస్తుందని విమర్శించారు. గెలిచి 18 నెలలు గడిచిన వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ ఎందుకు పెంచలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్ కు ఎమ్మార్వో కార్యాలయాల కు బి ఆర్ఎస్ కార్యకర్తలను రావద్దని చెప్పడం ఎంతవరకు సబబు అని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యంలో బతుకుతున్నామా, కొల్లాపూర్ లో నియంత పాలన కొనసాగుతుందా అని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యకర్తల జోలికొస్తే ఖబర్దార్ చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇప్పటినుండి ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి మీకు అండగా ఉంటానని ఎవరు అధైర్య పడకుండా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొల్లాపూర్ పర్యటన తూతూ మంత్రంగా సాగిందని అభివృద్ధి కోసం వరాల జల్లు కురిపిస్తారని నియోజకవర్గ ప్రజలు ఆశిస్తే మొండి హస్తం చూపించారని విమర్శించారు. నేను ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజానీకానికి సేవలందిస్తే పెద్దకొత్తపల్లి మండలానికి జూనియర్ కళాశాల తీసుకువచ్చానని, ఎమ్మార్వో భవనాన్ని కట్టించామని, మరికల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశామని, మారేడు మందిని బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి, వాగుపై చెక్ డ్యామ్ నిర్మిస్తే ఇప్పుడు చూస్తే పర్యాటక ప్రదేశాన్ని తలపిస్తుందని ప్రజలు గుర్తించుకోవాలని కోరారు. కొందరు అధికారులు అధికార పార్టీ నాయకులకు అడుగులకు మడుగులో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని వారిని గుర్తించుకుంటామని అధికారులను హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో, 6 గ్యారంటీల అమలులో, అభివృద్ధిలో పూర్తిగా తేలిపోయి మొండి హస్తం చూపించిందని ప్రజలు అనుకుంటున్నారని, సరైన సమయంలో కర్రు కాల్చి వాత పెడతారని తెలిపారు. రాష్ట్రంలో రాబోయే ప్రభుత్వం బీఆర్ఎస్ దేనిని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గణేష్ రావు, కొత్తపేట సింగల్ విండో చైర్మన్ కట్ట రాజేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సింగారం వెంకటయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాగరాజు, మాజీ సర్పంచులు పెద్దకారపాముల శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం ఆనంద జ్యోతి, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, మెడికల్ షాప్ రాజశేఖర్, సుజువన్ రావు, రాజమౌళి, సత్యం, వివిధ గ్రామాల ప్రజలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి

### - కాంగ్రెస్ నాయకులు గుత్తి వెంకటయ్య



**లింగాల మేజర్ న్యూస్:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తి వెంకటయ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన లింగాలలోని మూడో వార్డులో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణాలను కాంగ్రెస్ నాయకులు గుత్తి వెంకటయ్య ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించి పనులను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచుతున్నదని అన్నారు. పేదరిక నిర్మూలన ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ ప్రజాపాలనలో నిరుపేదల సొంతింటి కల నెరవేరుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇల్లులేని అర్హులైన వారందరికీ పార్టీలు చూడకుండా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సూచన మేరకు లింగాల మూడవ వార్డులో అర్హులైన నిరుపేదలకు గుర్తించి, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గతంలో ఏ ప్రభుత్వం కూడా సాహసోపేతమైన నిర్ణయం తీసుకోలేదు...!

### - బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం గర్వించదగ్గ విషయం

### - గంగాధర్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీను



**బాలానగర్, మేజర్‌న్యూస్:** గతంలో ఏ ప్రభుత్వం కూడా సహసోపేతమైన నిర్ణయం తీసుకోలేదని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న ! ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రంలో ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియను పూర్తి చేస్తున్నందున! సీఎం రేవంత్ రెడ్డికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గంగాధర్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీను హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నందుకు ఇదొక నిదర్శనంగా చారిత్రాత్మక నిర్ణయంగా మారబోతుందని కొనియాడారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేయడమే ఎజెండాగా పెట్టుకున్నయని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి నేడు బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతాన్ని రిజర్వేషన్ అమలు చేయనుండడం గొప్ప విషయం అన్నారు. రానున్న రోజుల్లో కూడా అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి నాయకత్వంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి శ్రీను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజుల్లో బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శి సాయిశీల కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి, నియోజవర్గ ఇన్చార్జి ఎట్టి ఆంజనేయులు మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు, బీసీ కాలనీలో గుంతల రోడ్డుతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు, పీహెచ్ సి సెంటర్ లో సరైన సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. ఇండ్ల మధ్యల పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో దోమలు ఈగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను పరిష్కరించాలని కార్యదర్శికి తెలిపారు,వినతి ఇచ్చిన వారిలో మాజీ వార్డ్ మెంబర్ ఎట్టి మల్లేష్, తడకు పరమేష్, ప్రసాద్, మల్లేష్, తడకు శేఖర్, గోరటి అంజి, గోరటి వెంకట్, కృష్ణ, దాసరి చంటి, కూన శివ తదితరులు ఉన్నారు.

## గంగమ్మ,పోషమ్మ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఘనపూర్ మండలం బెస్తగేరి (తెలుగుగేరి) గంగమ్మ,పోషమ్మ దేవాలయాలలో బోనాల సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెప్పోత్సవములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతల పండగల వల్ల ప్రజలలో భక్తిప్రభత్తులు ఐకమత్యం కలిగి సోదరభావంతో మెలుగుతారని అన్నారు. పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి వెంటమాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య , మాజీ జడ్పిటిసి సామ్యా నాయక్, మాజీ ఎంపీటీసీలు కృష్ణయ్య గౌడ్, దేవరశెట్టి సురేందర్, గోపాల్, యాదగిరి ,సింగోటం, భూమయ్య ,బాల్ రెడ్డి ,చిన్న ఆంజనేయులు గౌడ్, పెద్ద ఆంజనేయులు గౌడ్ ,క్యామ వెంకటేష్, పోలిశెట్టిప్రతాప్, రాఘవేందర్ రెడ్డి, బాలరాజు, ఆంజనేయులు, కొండనాగుల ఆంజనేయులు, గుర్రం శ్రీనివాసులు, నారాయణ, దోరేటి మహేష్ ,దవఖాన సత్యనారాయణ ,బుచ్చిబాబు గౌడ్, కోరికల శంకర్, బద్దగని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చేయూతనివ్వడమే సియా ఫౌండేషన్ ధ్యేయం

### - సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నిరుపేద ప్రజలకు చేయూతనివ్వడమే సియా ఫౌండేషన్ ధ్యేయమని సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్ తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని మాడుగుల మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సయ్యద్ రసూల్ కూతురు సయ్యద్ సమీరా గత ఏడాది 10వ తరగతిలో మంచి ఉత్తీర్ణతతో పాస్ అయింది. పై చదువులు చదివించడానికి సయ్యద్ సమీరా తల్లి వద్ద ఆర్థిక స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంది. విషయం తెలుసుకున్న ఆమనగల్ పట్టణ ముస్లీం మైనార్టీ నాయకులు నిరుపేద విద్యార్థిని పైచదువులకు ఆర్థిక చేయూతనివ్వాలని కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నాజీయా మక్బూల్ కు సంప్రదించగా ఆయన ఈ విషయం సియా ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సయ్యద్ అంజద్ కు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సమీరా కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న సియా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ అంజద్ సమీరాకు ఇంటర్ మొదటి సంవత్సరంలో 30 వేల రూపాయల చెక్కు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేయడానికి మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని మాజీ కౌన్సిలర్ నాజీయా నివాసంలో 50వేల రూపాయల చెక్కును కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సమక్షంలో సమీరాకు అందజేశారు. ఈ సందర్భంగా సియా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ అంజద్ మాట్లాడుతూ నిరుపేద ప్రజల సంక్షేమ అభివృద్ధితో పాటు విద్యా వైద్య సేవలే లక్ష్యంగా సియా ఫౌండేషన్ పనిచేస్తుందని అన్నారు. సమాజంలో నిరుపేద ప్రజలకు అవసరమయ్యే సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షానవాజ్ ఖాన్,ముస్లీం మైనార్టీ నాయకులు అయ్యూబ్ ఖాన్,ఇంతియాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి,జహంగీర్, ఏజాస్,హాఫీజ్, తదితరులు ఉన్నారు.

## ఒడిశా ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు లైంగిక దాడి ఘటనపై వనపర్తిలో ఎన్ఎస్ యుఐ దిష్టిబొమ్మ దహనం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఒడిస్సా రాష్ట్రంలోని ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు ఉద్దీన్ ప్రధాన్ మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన దారుణ సంఘటన దేశాన్ని తొలగించిన చేసింది ఓ విద్యార్థి సంఘానికి నాయకత్వం వహిస్తున్న వ్యక్తి ఈ విధమైన పాషవీక చర్యలకు పొడి కట్టడం నిందనీయమైనది సమాజానికి ఘోరమైన సందేశాన్ని ఇస్తుంది. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బాధితురాలికి న్యాయం కల్పించాలన్న డిమాండ్తో అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి శాఖ ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో ఎన్ఎస్ యుఐ దిష్టిబొమ్మను దానం చేశార ఈ సందర్భంగా వనపర్తి ఏబీవీపీ నగర్ కార్యదర్శి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఒడిస్సా రాష్ట్రంలో భువనేశ్వర్ లో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు ఉద్దీన్ ప్రధాన్ ప్రధాన నిందితుడిగా ఉండటం దుర్మార్గం విద్యార్థుల హక్కుల కోసం పోరాడాల్సిన నాయకులు వారి భద్రతను సవాలు చేసేలా వివరించడం సమాజాన్ని కలచివేస్తుంది. ఇటువంటి నిందితులను కఠినంగా శిక్షించాలని ఒడిస్సా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇంత తీవ్రమైన కేసుపై( ఎన్ఎస్ యుఐ )అనుబంధ పార్టీ అయిన కాంగ్రెస్ అగ్ర నాయకులు ఇప్పటికి స్పందించకపోవడం దురదృష్టకరం. వారు ఈ నిందితులను అగటితంగా ప్రోత్సహిస్తున్నారా అని అనుమానం కలుగుతుంది. అని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంటి, నితిన్ ,శశాంక్, భాస్కర్, నాని త్రివిక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మన్నపల్లిలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ బృందం పర్యటన



**లింగాల మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని పద్మనపల్లి గ్రామంలో మంగళ వారం నేషనల్ లెవెల్ మానిటరింగ్ బృందం సందర్శించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అమలు తీరును పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం నుండి లభించే పథకాలు గ్రామీణ ప్రాంతములకు చెందుతున్నాయా వాటి ఫలితాలపై గ్రామస్తులతో ఆరా తీశారు. గ్రామ సచివాలయంలో సమావేశమై గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకోవడమే కాకుండా రికార్డులను పరిశీలిం చారు. పనుల నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు ఎన్ఆర్ఈజీఎస్ తోపాటు గ్రామీణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాల నిధులను ప్రజలకు సక్రమంగా ఉపయోగపడే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్థానిక అధికారులకు సూచించారు. ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ప్రసాద్ ,ఏపీడి శ్రీనివాసులు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీవో ఇమామ్ అలీ, ఈసీ సీనయ్య గ్రామ పంచాయతీ కార్యదర్శి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల్ల ఫారెస్ట్ చెక్ పోస్టుల వద్ద జర్నలిస్టులకు టోల్ టాక్స్ మినహాయింపు

### - కలెక్టర్ జిల్లా ఫారెస్ట్ అధికారులకు టియుడబ్ల్యూజె(ఐజేయు) వినతి పత్రం



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లా నల్లమల్ల ఫారెస్ట్ పరిధిలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీశైలం రహదారి మన్ననూరు, దోమలపెంట ప్రధాన చెక్ పోస్టుల తో పాటు అటవీ ప్రాంతంలో ఉన్న దర్శనీయ స్థలాల వద్ద ఏర్పాటుచేసిన ఫారెస్ట్ చెక్ పోస్ట్ ల వద్ద నాగర్ కర్నూల్ జిల్లా తో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా జర్నలిస్టులకు టోల్ టాక్స్ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం నాగర్ కర్నూల్ కలెక్టర్ భదావత్ సంతోష్ ,జిల్లా ఫారెస్ట్ అధికారి రోహిత్ గోపిడీలకు వినతిపత్రం అందజేశారు ఇటీవల జరిగిన టి యు డబ్ల్యూ జేబి ఐ జే యు నాల్గవ జిల్లా మహాసభలకు హాజరు కావలసిన కలెక్టర్ ఎస్పీ ఫారెస్ట్ జిల్లా అధికారులు కార్యక్రమానికి హాజరుకానందున నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో కలెక్టర్, ఎస్పీ, జిల్లా ఫారెస్ట్ అధికారులను శాలువాతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెక్‌పోస్ట్‌ల వద్ద టోల్ టాక్స్ మినహాయింపులకు సంబంధించి సానుకూల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్, కార్యదర్శి సురేష్ కుమార్, సహాయ కార్యదర్శి పి యాదయ్య, ఈసీ మెంబర్లు ప్రసాద్, రమణ కుమార్ కొల్లాపూర్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్ గౌడ్, వెంకటస్వామి, నాగర్ కర్నూల్ ఉపాధ్యక్షుడు జంగిటి రాంప్రకాష్ , పట్టణ అధ్యక్షుడు మల్లేష్ తోపాటు సీనియర్ రిపోర్టర్లు కందికొండ మోహన్, మాధవరెడ్డి, వినయ్ కుమార్, తెలకపల్లి మండల శాఖ అధ్యక్షుడు చింత కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
23 జులై 2025

## పై చదువులకు ఆర్థిక సాయం అందుచేత



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన ఇమ్మడి ధనుష్ %o/శీ% ఇమ్మడి నారాయణ 10 వ తరగతిలో ఉత్తీర్ణత సాధించాడు. ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో పై చదువుల కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను మంగళవారం ఆశ్రయించారు. ఆయన వెంటనే స్పందించి ఆ విద్యార్థికి 10వేల రూపాయల చెక్కును అందజేశారు, పేద విద్యార్థులకు అండగా ఉండి తమ వంతు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వెంకటేష్ తెలిపారు, మర్చాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు నిజాముద్దీన్, నారాయణ తదితరులు ఉన్నారు.

## 23న కల్వకుర్తిలో ఎమ్మెల్యే పర్యటన



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఈనెల 23న కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటివరకు 200 కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి స్కీం ద్వారా ఉచితంగా ప్రయాణం చేసినందుకు గాను బుధవారం ఉదయం 10 గంటలకు కల్వకుర్తి బస్టాండ్ ఆవరణలో ఎమ్మెల్యే అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ దుర్గా భవాని అరెకటిక మహిళా సంఘం అచ్చంపేట ఆధ్వర్యంలో మహిళా శక్తి సంబరాలు

### - పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఈరోజు ఉప్పునుంతల మండల కేంద్రం లత్తిపూర్ గ్రామం శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయం నందు ఏర్పాటుచేసిన మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్‌కమిటీ ఉపాధ్యక్షులు మరియు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యం అని మరియు మహిళలకు సున్నా వడ్డీ ఇవ్వడమే కాకుండా వారికి ఉచిత బస్సు ప్రయాణం మరియు పెట్రోల్ బంకులు మరియు సోలార్ విద్యుత్ కేంద్రాలను వారికి అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వారికి సూచించారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పటి నుండి నేటి వరకు వారికి అనే పథకాలకు శ్రీకారం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మండికారి బాలాజీ మరియు మహిళా సంఘం అధ్యక్షురాలు వివిధ సంఘాల నాయకులు మహిళలు ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## బంగారు పతకం సాధించిన కృష్ణారావును స్వాగతం పలికిన గ్రామస్తులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** అమెరికాలోని వరల్డ్ పోల్స్ అండర్ ఫైర్ గేమ్స్ ఇండోర్ గోయింగ్ లో బంగారు పతకం సాధించిన పి కృష్ణారావును గ్రామస్తులు హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ లో స్వాగతం పలికారు. ఇండోర్ రోయింగ్ గేమ్స్ లో 50౦విభాగంలో 80 దేశాలు పాల్గొన్నాయని తెలిపారు కృష్ణారావు హైదరాబాద్ డిజిపి ఆఫీస్ లో ఐ జి పి స్పోర్ట్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఎస్ శ్రావణ్ కుమార్ విష్ణు బిల్ల కంటి రాజు పుల్యా నాయక్ పానుగంటి ఓంకార్ ఏష మౌని శేఖర్ పుల్యా నాయక్ బిళ్ళ కంటి సురేష్ నాను నాయక్ బొగ్గు కురుమయ్య ఒంగురు ఆంజనేయులు జగపతిరావు అన్వర్ పాషా శీను తదితరులున్నారు.

# డబుల్ బెడ్ రూమ్‌లో సౌకర్యాలు కల్పించాలి?

### - సమస్యలతో సతమవుతున్న 600 కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్

### - సతీష్ యాదవ్ అఖిలపక్ష ఐక్యవేదిక



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సతీష్ యాదవ్, సర్దార్ ఖాన్, మాట్లాడుతూ గతంలో రోడ్డు వెడల్పు బాధితులకు చిట్యాల శివారులో ఏర్పాటుచేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సౌకర్యాలు లేవని, మెయిన్ రోడ్డు నుండి లింకు రోడ్డు లేక వర్షాలతో ఏర్పడిన గుంతలతో కింద మీద పడి వెళ్తున్నారని, వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించాలని, డబుల్ బెడ్‌రూమ్‌ల చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచాయని వాటిలో పాములు తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని, వనపర్తి మున్సిపాలిటీలో భాగమైన మాకు ఎందుకు సౌకర్యాలు కల్పించడం లేదని, దాదాపు 20 బ్లాక్ లకు మంచినీటి సౌకర్యం లేవని, ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ వీటిపై చర్యలు తీసుకొని వెంటనే సౌకర్యాలు కల్పించాలని, తమ ఆస్తులు కోల్పోయి వీధినపడ్డ చాలా కుటుంబాలు అక్కడే నివసిస్తున్నాయని వారినీ ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదనీ, సౌకర్యాలు కల్పించే బాధ్యత అధికారులదేనని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, డబుల్ బెడ్ రూమ్ సొసైటీ అధ్యక్షులు సర్దార్ ఖాన్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, బి,ఆర్,ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్ బి.ఎస్..పి నాయకులు గంధం భరత్, రాము, డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ. టి. ఐ)ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం నాగవరం వద్ద ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ) ను కలెక్టర్ ఆదర్శ సురభి ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి ఉత్తీర్ణత చెందిన యువతకు ఆయా రంగాల్లో ఆధునిక వృత్తి శిక్షణ ఇచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నుండి టాటా కన్సల్టెన్సీ తో ఒప్పందం చేసుకుని విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా టాటా కన్సల్టెన్సీ వారు ఆధునిక యంత్రాలు, పరికరాలతో అడ్వాన్స్ శిక్షణ కేంద్రాన్ని (ఎ .టి.సి) ఏర్పాటు చేస్తున్నారు. కోపా, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ వంటి కోర్సులతోపాటు ఆధునిక రోబోటిక్, ఎలక్ట్రిక్ వెహికల్ మెకానిక్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఆర్టిసిజమ్, అడ్వాన్స్ మెషీనింగ్ టెక్నీషియన్ వంటి మొత్తం 10 కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ప్రాంగణ నియామకాలు సైతం చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. వారం రోజుల్లో కొత్తగా ఐ.టి.ఐ కళాశాలల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడుతుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ కేంద్రంలో జరుగుచున్న తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. నూతన భవనం త్వరగా పూర్తి చేసి వచ్చే నెలలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పి.డి.డిఆర్డీఓ ఉమాదేవి, ఐ. టి.ఐ. కళాశాల ప్రిన్సిపాల్ కే. రమేష్ బాబు, వనపర్తి తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్రలో కన్నుల పండుగగా పోచమ్మ తల్లి బోనాలు

### - పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర మేజర్‌న్యూస్:** అమ్మసల్లంగా దీవించగా రావమంటూ మహిళలు భక్తులు పెద్ద ఎత్తున. బోనమెత్తుకొని కన్నుల పండుగగా జరుపుకున్నారు. దేవరకద్ర మండలం కేంద్రంలోని మంగళవారం నాడు స్థానిక పోచమ్మ తల్లి అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా మొదటగా కురువ యాదవుల కులాస్తూలకు చెందిన. వారి ఆచార ఆనవాయితీ. మహిళలు తమ ఇంటి దైవంగా భావిస్తున్నటువంటి అంబలి కార్యక్రమాన్ని చేపట్టరు. అనంతరం కురువగొల్ల యువకులు, అంబలి కార్యక్రమాన్ని తమ చెంబుల ద్వారా తీసుకొని తమ గొర్రెల మందపై చల్లుకుంటే ఆయుష్షు ఆరోగ్యలతో ఉంటాయని కుల దైవం నమ్మకంగా కొలవడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం గ్రామంలోని. పురవీధుల గుండా నుండి పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారికి ఇష్ట దైవంగా అయినటువంటి మట్టికుండలో తీపి నైవేద్యాలను వండుకొని అమ్మవారి ఆలయం వద్దకు తీసుకువచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి అమ్మవారికి తమ మొక్కులను చెల్లించుకున్నారు అమ్మ పిల్లాపాపలను సల్లంగా దీవించగా రావావమంటూ. అమ్మవారిని వేడుకుంటూ ఘనంగా కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలను జరుపుకున్నారు. గ్రామస్తులు గ్రామ ప్రజలు మహిళలు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పోచమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలను విజయవంతంగా జరుపుకున్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు కేంద్ర ప్రభుత్వం తీర్చాలి

### - జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** విశ్రాంత ఉద్యోగులకు కనీస పెంక్షన్ 7500 అమలు పర్చాలి రాష్ట్ర కార్యదర్శి సత్యమ్మ చారి ఆగస్ట్ 2 న చలో ఢిల్లీ పెన్షన్ లేని రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు మినిమం పెన్షన్ 7,500 ప్లస్ డి ఎ భార్యాభర్తలకు వైద్య సౌకర్యం వీటిపై భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గత నాలుగు సంవత్సరాల క్రితంపై తెలిపిన వసతులు సంఘటిత అసంఘటిత కార్మికులకు ఇవ్వాల్సిందే అని వీటిని కేంద్ర ప్రభుత్వం అయిన బిజెపి ప్రభుత్వానికి సూచన చేయడం జరిగింది ఈపీఎఫ్ 95 క్రింద కార్మికుల నుండి జమాయిన రూపాయలు వాటినుండే 7500 పెన్షన్ మంజూరు చేయాలని కూడా సూచించింది నరేంద్రమోడీ ప్రధానమంత్రికి నేషనల్ ఎడ్యుకేషన్ కమిటీ అధ్యక్షులు అయినటువంటి కమాండర్ అశోక్ రావత్ అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనిపై పార్లమెంటులో ప్రశ్నోత్తరాల సమయంలో అనేకమంది ఎంపీలు న్యాయమైన కార్మికుల సమస్యను పెన్షన్ సమస్యను వైద్య సమస్యను వెంటనే అమలు చేయండి కావున వృద్ధులైనటువంటి వారి సమస్యలను కేంద్ర ప్రభుత్వం సానుకూల వికాస్ స్పందించి సమస్య ను పరిష్కరించాలని దేశవ్యాప్త వృద్ధులైనటువంటి వారి దీవెనలు వారు పొందాలని మరి ఆగస్టులో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమానికి వనపర్తి నుండి ఐదుగురు ప్రతినిధులను ఢిల్లీకి పంపడానికి రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు వాకిటి శ్రీధర్ మరియు అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యదర్శి నిర్ణయించినారు ఢిల్లీ వెళ్లే ప్రతినిధులు కే సత్యన్నాచారి గోపాల్ రెడ్డి ఏం సత్యం స్వామి గౌడ్ భాస్కర్ రెడ్డి ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు కనుక దయవుంచి ఢిల్లీలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని నివారించాలంటే అనేక సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న పెన్షన్ పెంపు డీఏ మరియు వైద్య సౌకర్యం తక్షణమే అందించాలని వనపర్తి జిల్లా విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు లైన వాకిటి శ్రీధర్ ఎక్స్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పీలు చేయడం జరిగింది కార్యక్రమలో రామచంద్ర రెడ్డి రాఘవరెడ్డి లక్ష్మీనారాయణ ఉపేందర్ గురువయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి

## - పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ తెలిపారు. పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల సమస్యలు తెలుసుకోవడానికి చేస్తున్న సర్వేలో భాగంగా మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా విద్యార్థులకు అందించడం లేదని మండిపడ్డారు, త్రాగడానికి మినరల్ వాటర్ సదుపాయం లేదని సంతోష్ తెలిపారు, కల్వకుర్తి మండల విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, మినరల్ వాటర్ ఏర్పాటుకు కృషి చేయాలని సంతోష్ కోరారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని చేశారు, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కార్తీక్, విశాంత్, శివ, తదితరులు ఉన్నారు.

## పెద్ద చెరువు కాలువను అండర్ డ్రైనేజీ గా మార్చాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని పెద్ద చెరువు కాలువను అండర్ డ్రైనేజీగా మార్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మున్సిపాలిటీ సమస్యల సాధన కమిటీ ఆధ్వర్యంలో పురపాలక మేనేజర్ యూసుఫ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. పట్టణంలోని 3,4,9 వార్డులలో ప్రవహిస్తున్న పెద్ద చెరువు కాలువ నుంచి కాలనీవాసులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నావని సాధన కమిటీ గౌరవ అధ్యక్షుడు కే రాజన్న, అధ్యక్షుడు ఎస్ నారాయణ విచారం వ్యక్తం చేశారు. ఆ కాలువలో పట్టణంలోని అన్ని మురుగు కాలువల నీరు చేరుకోవడంతో చెరువు కాలువ మురికి కూపం గా మారిందని వారు ఆందోళన చెందారు. ఆ కాలనీవాసులు అనేక రోగాలకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. చెరువు కాలువను అండర్ డ్రైనేజీగా మార్చాలని అనేకసార్లు పురపాలక కమిషనర్ కు, ఎమ్మెల్యే, మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి విన్నవించామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆ కాలువను అండర్ డ్రైనేజీగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## నాలుగు లక్షలతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో నాలుగు లక్షల రూపాయలతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయుటకు పట్టణానికి చెందిన ఉప్పరి తిరుపతి ముందుకు వచ్చారు. పట్టణంలోని శ్రీ కాళికాదేవి దేవాలయం, శ్రీ పోచమ్మ దేవి ఆలయం, భక్త మార్కండేయ దేవాలయం, గొల్లగేరీ లోని పీర్ల మసీదు దగ్గర ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణంలో జరుగుతున్న పోచమ్మ దేవి బోనాల ఉత్సవ సందర్భంగా ఉప్పరి తిరుపతికి పోచమ్మ దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జంగం శివానంద్, తాటికొండ రమేష్, మాజీ కౌన్సిలర్ మంగ లావణ్య, వెంకట్ రెడ్డి, జాల్గి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక నూతన పద్ధతుల ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు పని విభాగాల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లో కానిస్టేబుళ్లకు పోలీస్‌స్టేషన్ రైటర్స్, సీసీ టీఎన్ఎస్ రైటర్లు, టెక్ టీం కానిస్టేబుళ్లు, కొత్త పోలీసు సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్లో కేసులు పెండింగ్ లేకుండా పనిచేయాలని, ఎప్పటికప్పుడు కేసు వివరాలు %జజుబీూ% అంతర్జాలంలో నమోదు చేయాలని కేసుల యొక్క పరిశోధనలో నాణ్యతను పెంచి ఎఫ్.ఐ.ఆర్ నుండి చార్జ్ షీట్ రిపోర్టు వరకు ఉండవలసిన మెలకువలు గురించి అనగా ఎఫ్.ఐ.ఆర్ , పంచనామా , నేరస్తుల ఒప్పుకోలు పంచనామ స్టేట్మెంట్ రికార్డు చేయు విధానము అటువంటి విషయాలను శిక్షణ ద్వారా క్షుణ్ణంగా నేర్చుకోవాలని. నూతన చట్టాలపై అవగాహన కల్పించి జరిగినటువంటి నేరానికి మరియు నేర స్థలానికి జత చేయడం విషయాలను నూతన టెక్నాలజీని వాడుకునే విషయంలో ఏఏపద్ధతులని వాడవలెను తెలియజేశారు పాత కేసుల యొక్క విచారణలో ఉన్నటువంటి విషయాలు తెలియపరచి చార్జ్ షీట్ రిపోర్టు కోర్టులలో సమర్పించే వరకు ఫారెన్సిక్ సైన్స్ ను వాడుకునే విధివిధానాలను మరియు కోర్టులో వేసే చార్జ్ షీట్ తయారుచేసి విధివిధానాలను కూడా తెలియజేయడం జరిగింది.ఇట్టి శిక్షణను మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తదుపరి స్టేషన్ రైట్స్ సంబంధిత పోలీస్‌స్టేషన్లో వెళ్లిన తర్వాత తమ సిబ్బందికి మరియు సంబంధిత అధికారికి ఇట్టి శిక్షణ కాలంలో నేర్చుకుంది సవివరంగా వివరించి తెలియజేయాలని తెలియజేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కేసులలో పరిపక్వతను సాధించాలని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి అన్ని రకాలుగా శిక్షణ అందజేసి నిష్ణాతులను చేయడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి, డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, ఏహెచ్ టియు ఎస్సై,అంజద్, %ఐ% కోర్ టెక్నికల్ టీం సిబ్బంది, గోవింద్, రవీందర్ బాబు, పోలీసు సిబ్బంది, మహిళ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

## - కంటేస్టేడ్ కేసులలో శిక్షల శాతం ను పెంచాలి.

## - నెల వారి నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ టి శ్రీనివాస్ రావు ఐపీఎస్



గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లాలో నేరాల నియంత్రణకు తీసుకుంటున్న భద్రత చర్యలు,పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్లో ఉన్న కేసులు వాటి వివరాలు ప్రస్తుత స్థితిగతులు అడిగి తెలుసుకుని పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తుని చేపట్టి నేరస్తులకు శిక్షపడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని,కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై,తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ లలో నమోదు అయినా కేసులలో కంటెస్టేడ్ కేసులను ఐడెంటిఫై చేసి తప్పనిసరిగా నిందితులకు శిక్షలు పడేలా చూడాలని, మరియు నమోదు అయినా కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. యు ఐ (అండర్ ఇన్వెస్టిగేషన్)కేసులను త్వరగా చేధించాలని అన్నారు. పోక్సో, ఎస్సీ / ఎస్టీ కేసులలో నిర్ణిత సమయంలో దర్యాప్తు పూర్తి చేసి కోర్టు లో ఛార్జ్ షీట్ వెయ్యాలని అన్నారు. పట్టణాల లో పోలీస్ అధికారులు ఎల్లపుడు అందుబాటులో ఉండి శాంతి భద్రతలను పర్యవేక్షిస్తూ ఉండాలని, రోజు వాహనాల తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డి.ఎస్పీ మొగులయ్య, ఎస్పి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, అలంపూర్, గద్వాల్, శాంతి నగర్ ,సి.ఐ లు రవి బాబు, శ్రీనివాస్, టాటా బాబు, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ, ట్రాఫిక్ ఎస్ఐ లు పాల్గొన్నారు.

# ఫసల్ భీమా అమలు చేసి, హామీలు నెరవేర్చాలి

## - కలెక్టర్‌కు కిసాన్ మోర్చా వినతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజనను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి కిసాన్ మోర్చ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లో కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించా రు.ఈ సందర్భంగా మాట్లాడు తూ కేంద్ర ప్రభు త్వం రైతుల కొరకు ప్రతిష్టాత్మ కంగా తీసు కువచ్చిన ఫసల్ భీమా యోజనతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందనారు. అబద్ధపు హామీల తో అధి కారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయ లేదని,అన్నారు.రైతు భరోసా సైతం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే వేసిందని తర్వాత వేయదని అన్నా రు.కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా కిసాన్ సమ్మాన్ నిధి పేరిట ప్రతి సంవత్సరం 3విడుతలు రైతుల అక్కౌంట్ల లోకి డబ్బు లు వేస్తుందని అన్నారు. రైతు లకు ఇస్తామ న్న 500 బోనస్ వెంటనే రైతు లకు చెల్లించాల ని డిమాండ్ చేశారు.రైతుల పై చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో వెంటనే ఫసల్ భీమా పథకాన్ని అమలు చేయాలని,హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి,నర్సింహులు,నర్సన్ గౌడ్, బలరామ్రెడ్డి, ఉదయబాను,రామచంద్రయ్య,సుంకి ఉమేష్,నాగిరెడ్డి వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# అమరచింత మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో అపరిష్కృతంగా పడి ఉన్న సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పురపాలక కార్యాలయ దగ్గర ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ప్రసాద్, మండల కార్యదర్శి కే రాజన్న లు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 10 వార్డులలో నెలకొన్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో అన్ని వార్డులలో మురుగు కాలువల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య పనుల జాప్యం జరుగుతున్నదని వారు ఆందోళన చెందారు. అనంతరం 15 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పురపాలక మేనేజర్ యూసుఫ్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు రాజు, మస్తమని, కురుమన్న, జిలాని, ఆనంద్, సత్యనారాయణ, భక్తి, తాజ్, రామచందర్, సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యార్థి సంఘాల బంద్‌కు డివైఎఫ్ఐ మద్దతు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు వర్ధ%శీ% సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నడు బుధవారం నిర్వహించే వామపక్ష విద్యార్థి సంఘ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర బంద్ కి డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని వారు అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రవేట్ కళాశాలలో నిలగొన సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని, ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలు ఫీజు దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఫీజు నియంత్రణ చట్టం చేయాలని అనేక ఏండ్లుగా విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల చేయలేకపోవడం చాలా విడ్డూరమని అన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యారంగం నిర్లక్ష్యం వల్ల కుంటూ పడిందని వారు తెలిపారు. కళాశాలలో అనేక సమస్యలు నిలగున్నాయి ఫీజు రీయంబర్స్మెంట్ రాకపోవడం ద్వారా ప్రైవేట్ కళాశాల యజమాన్యం ఫీజు కట్టి సర్టిఫికెట్లు తీసుకుపోమని విద్యార్థులని ఇబ్బందులు గురిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరించడం సరికాదన్నారు. తక్షణమే ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులకు ఉచితపాసులు ఇవ్వాలని వారు కోరారు. నేడు నిర్వహించే బంద్ కి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవీన్, డివిజన్ ఉపాధ్యక్షులు మహేష్, డివిజన్ సాయి కార్యదర్శి రంజిత్ కుమార్, నాయకులు రాము, గణేష్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సీడిపివోను సస్పెండ్ చేయాలని ఆర్డీవోకు వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి సిడిపిఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆర్డీవో శ్రీను నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల వద్ద సిడిపిఓ అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు, డబ్బులు ఇవ్వకుంటే సెంటర్లను తనిఖీలు చేసి రికార్డులను తమ కార్యాలయానికి తీసుకురావాలని, చర్యలు తీసుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆంజనేయులు ఆర్డిఓకు వివరించారు, అంగన్వాడి టీచర్లు ఎవరికి చెప్పాలో తెలియక దిక్కు తోచని స్థితిలో ఉన్నారని ఆర్డీవోకు తెలిపారు, ఒక సూపర్వైజర్ ఇతర అధికారులు సహకరిస్తున్నారని, ట్రాన్స్ఫర్ లకు సంబంధించిన టీచర్స్ వద్ద ఒక నెల జీతం అడగటం జరుగుతుందని ఆర్డీవోకు తెలిపారు, అదేవిధంగా సెంటర్లు తిరిగే కారులో డీజిల్ పోయాలని, తమ భర్తకు బత్తాయివ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు, గుడ్లు, పప్పు, సిలిండర్లతో సహా డైరెక్ట్ గా అడిగి వసూలు చేస్తున్నదని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. అక్రమాలకు పాల్పడుతున్న సిడిపిఓ ను సంబంధిత అధికారులు చర్య తీసుకొని ఆంజనేయులు కోరారు, ఈ కార్యక్రమంలో వంగూరు మండల సిఐటియు కార్యదర్శి శివరాములు, గిరిజన సంఘం నాయకులు లక్పతి నాయక్, సిఐటియు నాయకులు అర్జున్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ, ఆ యూనియన్ కల్వకుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి జయమ్మ, కాశన్న తదితరులు ఉన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి అచ్యుతా నందన్ కు సంతాపం




**అమరచింత, మేజర్ న్యూస్:** కేరళ మాజీ ముఖ్యమంత్రి వి ఎస్ అచ్యుతా నందన్ కు మంగళవారం అమరచింత మునిసిపాలిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంతాపం ప్రకటించారు. పట్టణంలోని సిపిఎం పార్టీ జెండా కట్ట దగ్గర అచ్యుతా నందన్ మృతికి సంతాపంగా జెండాను అవతనం చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు బి. వెంకటేష్,టి. రాఘవేంద్ర లు మాట్లాడుతూ అచ్చుతానందన్ తుది శ్వాస విడిచే వరకు సిపిఎం పార్టీ వెన్నంటి ఉండి ఉద్యమానికి జీవితం అంకితం చేసిన మహా నేత అని కొనియాడారు. కేరళ రైతాంగం కోసం ఉద్యమాలు చేసి సమస్యలను పరిష్కరించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. 2006లో కేరళ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అచ్యుతానందన్ అవినీతి వ్యతిరేక యోధుడుగా గుర్తింపు పొందిన మహా వ్యక్తి, భూ కబ్జాదారులకు ఎదురు నిలిచిన నాయకుడని కొనియాడారు. వి ఎస్. అచ్యుతా నందన్ యొక్క ఆశయాలను కొనసాగించాలని పార్టీ కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు చంటి, కృష్ణయ్య, అశోక్, అంజి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభలలో రిజర్వేషన్‌లు కల్పించాలి

**- బిసి జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్**



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టించి చట్ట సభల ద్వారా రిజర్వేషన్ కల్పించాలని బిసి జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళ వారం మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలోబీసీ జాగృతి సేన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి ముందడుగేసిన రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయాలకతీ తంగా తెలుగు రాష్ట్రాల్లోని లోక్ సభ, రాజ్యసభ సభ్యులందరు మద్దతుగా పార్లమెంట్ లో తమ గొంతు కను వినిపించాలని కోరారు. పార్లమెంటు సభ్యులు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తమ ఇండియా కూటమి లోక్ సభ,రాజ్యసభ సభ్యులతో కలిసి ప్రస్తుతం నడుస్తున్న వర్షాకాలం పార్లమెంటు సమావేశాలలో కేంద్ర ప్రభుత్వం 50శాతం సీలింగ్ విధానాన్ని రద్దుచేసి పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టించి, చట్ట సభలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బీసీలకు 60 శాతం రిజర్వేషన్లు కల్పించేలా ఒత్తిడి తేవాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో ఓట్ల కోసం ఒకపక్క బీజేపీ జాతీయ నాయకులు బీసీ జపం చేస్తుంటే బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామచంద్ర రావు 42 శాతం రిజర్వేషన్ బిల్లు చెల్లదని అనడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని షెడ్యూల్ 9లో చేర్చడానికి చిక్కులు ఉన్నాయని అంటున్నారని, ఆ చిక్కులను పార్లమెంటు సాక్షిగా తొలగించే నైతిక బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై లేదాఅని ప్రశ్నించారు. అగ్రకుల దుర హంకారంతో బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడితే రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగం పేట్ శేఖర్, రైతు సంఘము జిల్లా అధ్యక్షులు గోపాల్, జిల్లా నాయకులు మాచారం శ్రీనివాస్, కట్ట మురళి, మండల కార్యదర్శులు సురభి రఘు, చెన్నయ్యముదిరాజ్, పట్టణ. అధ్యక్షులు శివరాములు,. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభలలో రిజర్వేషన్‌లు కల్పించాలి

**- నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన వనపర్తి జిల్లా నాయి బ్రాహ్మణుల సంఘం సభ్యులు**



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** నాయి బ్రాహ్మణ సోదరులకు ఇటీవల వికారాబాద్‌లో జరిగిన ఇతర మతస్తులు సెలూన్ షాప్ నిర్వహించడంపై నాయిబ్రాహ్మణ సోదరులు, చేస్తున్న నిరసనకు సంఘీభావం తెలుపుతూ వనపర్తి పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు వనపర్తి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అశ్విని చంద్రకుమార్ మాట్లాడుతూ మన దేశ సంప్రదాయాలను వృత్తులను వారి గౌరవాలను మరియు కుటుంబ వ్యవస్థను సంస్కృతిని ఆచారాలను నాశనం చేసేలా ఉన్న ఇలాంటి నిర్ణయాలను నాయి బ్రాహ్మణ సమాజం ఎప్పటికీ అంగీకరించదు. హిందూ ధర్మాన్ని పాటిస్తూ నాయి బ్రాహ్మణ క్షవురవృత్తి అనేది సనాతన ఆచారంలో సనాతన ధర్మంలోని ఒక అంతర్భాగం అలాంటి ఆచారాన్ని వక్రీకరిస్తూ ఇతర మతస్తులు వచ్చి ఆదాయ మార్గంగా మలుచుకుని అభాసపాలు చేస్తుండడం ఇది ఖండించాల్సిన చర్య కళ్ళు గీసే పని గౌండ్లకు చేపలు పట్టే హక్కు గంగ పుత్రులకు ( పల్లె కారులు )కు అని జీవో ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వాలు నాయి బ్రాహ్మణులదే క్షవ్రవృత్తి అని అనడానికి మాత్రం ఆర్టికల్ 19(%స్త్ర%)1ను తెరమీదికి మీదకి తీసుకొస్తున్నారు క్షవురవృత్తి అనాదిగా నాయి బ్రాహ్మణులకు చెందినదే మనిషి పుట్టుక నుంచి చనిపోయేంతవరకు నాయి బ్రాహ్మణులతో మమేకమై ఉంటుంది అటువంటి వృత్తిని ప్రభుత్వాలు చిన్న చూపు చూడటం చాలా బాధాకరమైన విషయం ఇది భావ్యంకాదు ఇకనైనా నాయి బ్రాహ్మణ క్షవురవృత్తి పట్ల ఆ ధోరణితో చూడకుండా నాయి బ్రాహ్మణులకే క్షవురవృత్తి చెందినది అని అలాగే సెలూన్ షాపులు పెట్టుకునేందుకు నాయి బ్రాహ్మణ కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి చేస్తూ జీవో రావాలి అలా చట్టాలు అమలు జరిగినప్పుడే నాయి బ్రాహ్మణులకు న్యాయం జరుగుతుంది మన దేశ ఆచార సాంప్రదాయాలను కుటుంబ వృత్తి వ్యవస్థను కనుమరుగు చేసే నిర్ణయాలను మేము అంగీకరించం మా వృత్తి మాకే అనే జీవోను అమలు చేసే వరకు అందరమూ సంఘటితమై పోరాడుతాం అని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు వనపర్తి పట్టణ అధ్యక్షుడు అశ్విని చంద్రకుమార్ ఉపాధ్యక్షులు పుల్లూరు పాండు సంయుక్త కార్యదర్శులు అశ్విని శేషు శివ బాంబే చుక్కల భాస్కర్ రాఘవేంద్ర జిల్లా అధ్యక్షుడు మాందాపురం కృష్ణయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట నాగరాజు పట్టణ ప్రచార కార్యదర్శి విజయ్ కుమార్ మాజీ యూత్ ఉపాధ్యక్షులు మహలంక రాజు పెద్దమందడి మండలం నాయకుడు శ్రీశైలం తదితరులు పాల్గొని కలెక్టర్ కి వినతి పత్రం అందించారు.

## ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి....

**- భూభారతి చట్టం- 2025 రెవెన్యూ సదస్సుల దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి...**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి....**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనము అందించే విధంగా పర్యవేక్షణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వెనుకబడిన సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో జిల్లాలలో ఆయా శాఖల పనితీరు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టం చాలా బాగుందని, దాన్ని మంచిగా అమలు చేసి, ఫలితాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల్ని పరిష్కరించే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. నిర్దేశించిన విధంగా ఆగస్టు 15 తేదీలోపు దరఖాస్తుల్ని పరిష్కరించే ప్రక్రియ పూర్తి చేసే విధంగా పనిచేయాలన్నారు. ఏవైనా దరఖాస్తులు తిరస్కరించిన పక్షంలో తప్పనిసరిగా కారణం తెలియజేయాలని అందుకు సీలింగ్ ఆర్డర్ కూడా ఉండాలని ఆదేశించారు. ప్రతి ఒక్క దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన చేయాలని సూచించారు. లైసెన్సుడు సర్వేయర్లకు సంబంధించి కొనసాగుతున్న శిక్షణ శిబిరాలను కలెక్టర్లు సందర్శించాలని, అదేవిధంగా ఈనెల 27వ తేదీన వారికి నిర్వహించబోయే పరీక్షను కూడా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులకు ఇసుక విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పేమెంట్ల విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులకు కలెక్టర్లు ఆదేశించాలన్నారు. ఇసుక కొరత కారణంగా ఎక్కడా కూడా ఇళ్ల నిర్మాణం ఆగొద్దని సూచించారు. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం విషయంలో ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలన్నారు. కలెక్టర్లు ఈ విషయంలో మండల స్థాయి కమిటీలు వేసి నిరంతరం పర్యవేక్షణ కొనసాగేలా చూడాలన్నారు. అదేవిధంగా వసతి గృహాల్లో పరిశుభ్రత లోపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 100% నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలను నాటాలని మంత్రి కొండా సురేఖ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వివరిస్తూ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా పకడ్బందీగా పర్యవేక్షణ నిర్వహించడం జరుతుందన్నారు. మౌలిక వసతులపై దృష్టి సారించడం జరిగిందన్నారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్య శాఖ అధికారికి సూచించారు. భూభారతి రెవెన్యూ సదస్సు సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నాణ్యతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో డి ఆర్ డి ఓ పి డి ఉమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన సంపత్ కుమార్



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డికి, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డికి మండలంలో ఉన్న అంకిళ్ల గ్రామపంచాయతీలోని నూతన సబ్‌స్టేషన్‌కు భూమి పూజ చేసి నిర్మాణ పనులకు కృషి చేసినందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన సబ్‌స్టేషన్ నిర్మించడం వల్ల గ్రామంలో లో వోల్టేజీ సమస్య తీరుతుంది అని తెలిపారు. అదేవిధంగా రైతుల విద్యుత్ మోటార్లకు ఎలాంటి విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం మండలంలో ఎన్నో అభివృద్ధి నిర్మాణ పనులను చేపట్టి అభివృద్ధి దశలో కోయిలకొండ మండలం ముందంజలో ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు.

## కుక్కల దాడిలో గొర్రెలు మృతి
## - బాధితుడికి ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే



**జడ్చర్ల అర్జున్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తుపుడుగడ్డ తండా కు చెందిన లష్కరియా నాయక్ అనే రైతుకు చెందిన గొర్రెల మంద పై కుక్కలు దాడి చేయడంతో దాదాపు 30 గొర్రెలు మృతి చెందిన సంఘటన మంగళ వారం చోటు చేసుకుంది. బాధితుడి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గిరిజన కులానికి చెందిన లష్కరియా నాయక్ ఇంటి దగ్గర దాదాపు 60 కి పైగా గొర్రెలను పెంచుతున్నాడు. సోమవారం ఎప్పటి లాగే గొర్రెలను మేతకు తీసుకెళ్లి తిరిగి ఇంటికి తీసుకొచ్చి కట్టేసినట్లు పేర్కొన్నాడు. మంగళవారం తెల్లవారు జామున అడవి కుక్కలు ఒక్కసారిగా గొర్రెల మంద పై దాడి చేయగా 30 గొర్రెలు మరణించగా 20 జీవాలకు గాయాలు అయినట్లు వాపోయాడు. సంఘటన తెలిసిన బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి సమాచారం ఇవ్వడంతో ఆయన బాధిత రైతుకు ధైర్యం చెప్పి రూపాయలు 25000 ఆర్థిక సహాయం అందించారు. బాధిత రైతు దాదాపు 4 లక్షల రూపాయల మేర నష్టం కలిగిందని ప్రభుత్వం సహాయం చేస్తే బాగుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడిని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.

## కేజీబీవీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**బాలానగర్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెన్నంగుల గడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో గల కేజీబీవీ బాలికల కళాశాలలో తెలుగు మీడియంలో బైపీసీలో 5 ఎంపీసీ గ్రూపులో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఖాళీలను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆసక్తిగల విద్యార్థినిలు తమ పదవ తరగతి మేమో, బోనాఫైడ్, ఆధార్‌కార్డ్ సర్టిఫికెట్లతో కళాశాలలో హాజరుకావాలని ఈ అవకాశాన్ని విద్యార్థినులు ఉపయోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు.

## ధూప దీప నైవేద్య ధన్వాడ మండల అధ్యక్షుడిగా పటేల్ నరసింహులు ఏకగ్రీవ ఎన్నిక



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడమండల అర్చకుల ఆత్మీయ సమావేశం మంగళవారం నాడు ఏర్పాటు చేయడమైనది. ఇట్టి సమావేశంలో ధన్వాడ మండల అధ్యక్షునిగా పటేల్ నర్సింలు ని ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి సమావేశానికి జిల్లా అధ్యక్షులు మడపతి జ్ఞానేశ్వర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోషి రామాచారి జిల్లా ఉపాధ్యక్షులు జయ తీర్థ చార్యులు ఆధ్వర్యంలో నూతన మండల ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మడపతి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అర్చకులను ఆదుకోవాలని కనీస వేతనాలు పెంచాలని ఆయన కోరారు. అర్చకులు పురంధ చార్యులు సుంకు నర్సింలు నాగరాజు జోషి మఠం చంద్రశేఖర్ నంబి ప్రభాకర్ మోనా చార్యులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీషాక్ తగిలింది మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానించి, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి కారణం ప్రజా పాలనలో భాగంగా ప్రజలందరికీ సమన్యాయం చేస్తూ అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వైఖరి నచ్చక పార్టీలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో బాల చంద్రయ్య రాత్లావత్ రవి భూమావత్ రమేష్ గంటల రవి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యుఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## ఎంపీ డీకే అరుణకు కృతజ్ఞతలు తెలిపిన అజ్జకొల్లు గ్రామస్తులు



**మదనపురం మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకొల్లుగ్రామంలో బెండలమ్మ చెరువు దగ్గర ఉన్న రైల్వే గేట్ నెంబర్ 93/%జు% ఆటోమేటిక్ గేట్ నిర్మాణం చేయుటకు, గ్రామ రైతులు చేసిన ప్రయత్నం ఫలించినందుకు, ఈ పనికి విశ్వ ప్రయత్నం చేసిన మన మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు అరుణ కు గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మదనాపురం మండలబిజెపి అధ్యక్షులు వంగూరు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత జనవరి నెలలో అజ్జకొల్లు గ్రామ రైతుల తరపున రైల్వే విస్తరణ పనులలో భాగంగా బెండలమ్మ చెరువు దగ్గర అండర్ పాస్ నిర్మాణం అయితే,రైతన్నల వ్యవసాయ పనులు హార్వెస్టర్లు, లోడ్ ట్రాక్టర్ల రాకపోక లకు, ఇబ్బంది అయితదని గ్రామ రైతుల అభ్యర్థనమేరకు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ద్వారా దక్షిణ మధ్య రైల్వే అధికారులకు చెప్పించి, ఒప్పించి, గ్రామ రైతులకు న్యాయం జరిగే విధంగా అక్కడ అండర్పాస్ నిర్మాణం లేకుండా, దానిని క్యాన్సల్ చేయిస్తూ, ఆటోమేటిక్ గేట్ సిస్టం ద్వారా యధావిధిగా రహదారి ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. గ్రామ రైతులను దృష్టిలో పెట్టుకొని ఇటువంటి శాశ్వత నిర్మాణ పనికి సహకరించి, కృషిచేసిన ఎంపీ డీకే అరుణ కు రుణపడి ఉంటాము. సహకరించిన పంచాయతీ రాజ్ ఇంజనీర్లతో పాటు రైల్వే అధికారుల అందరికీ పేరుపేరునా గ్రామ రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్జకొల్లు గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలి.
### - బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు మణి కుమార్.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నందు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డిచ్ పల్లి మండలంలోని శుద్ధపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసి, విగ్రహానికి ఉన్న కంటి అద్దాలను తొలగించి కనులను పొడిచినా గుర్తుతెలియని దుండగులను వెంటనే అరెస్టు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దెపాగ మణి కుమార్ డిమాండ్ చేస్తూ కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఘటనకు సంబంధించిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి హాయంలో అంబేద్కర్ విగ్రహాల పైన మరియు అంబేద్కరిస్టుల పైన దాడులు పెరిగాయని అన్నారు. భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్. అంబేద్కర్ విగ్రహాల రక్షణకు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉపేందర్, దేవేందర్, ఆకేపోగు వెంకట్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**ఊట్కూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు మెరీచ్చ శ్రీనివాస్ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ అనంతరం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎం భాస్కర్, రాజప్ప, బి అశోక్ బాబు, కాంగ్రెస్ నాయకులు కొక్కు శంకర్, అజీమ్, పంచాయతీ సిబ్బంది పోలప్ప, కనకప్ప, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ పత్తి పైనే రైతుల ఆశలు



**కేటీ దొడ్డి మేజర్ న్యూస్:** మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు సీడ్ పత్తిని ఎక్కువగా సాగు చేశారు. ఇటీవల సీడ్ కంపెనీలు రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ సమక్షంలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే అయితే గతంలో 100 కేజీల పత్తి విత్తనాలకు 50 వేల నుంచి 60 వేల రూపాయల వరకు చెల్లించారు. కానీ ప్రస్తుతం ఆ ధరలకు పంటను కొనుగోలు చేస్తారా లేదా అన్న విషయం ఇంకా పూర్తిగా తెలియదని రైతులు తెలిపారు. ఒకవేళ గతంలో రేటు కంటే తక్కువగా సీడ్ కంపెనీ, ఆర్గనైజర్లు ధరను నిర్ణయిస్తే ప్రస్తుతం వ్యవసాయంలో పెరిగిన పెట్టుబడులకు రైతుకు భారంగా మారుతుందని తెలియజేశారు.

## రెట్టించిన ఉత్సాహంతో సప్తాహ భజనలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అఖండ జ్యోతిసప్త భజన కార్యక్రమం నాలుగవ రోజు మంగళవారం కొనసాగుతున్నది.వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రతి సంవత్సరం ఆషాడంలో చివరన ప్రారంభమై శ్రావణమాసంలో ఈ సప్తహ భజన కార్యక్రమం జరుగుతుంది.శ్రీ గిరిశాచల యోగీశ్వర భజన కళాకారుల సమితి అధ్యక్షుడు ప్రసాద్ చారి,ప్రముఖ హార్మోనిస్టు పచ్చర్ల రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.మల్దకల్ భజన మండలి,భక్తాదులు,భక్తి పాటలతో భజన జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఆలయ వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి, అరవింద రావు,చంద్రశేఖర రావు,అర్చకులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పచ్చర్ల నీలిపల్లి సదలోనిపల్లి ఉత్తనూరు తుపత్రాల గ్రామాల భజన మండలి సభ్యులు పాల్గొని భజన సంకీర్తనలు ఆలపించారు. భజన సప్తహానికి వచ్చిన సభ్యులకు దేవస్థానం తరపున అన్నదానం ఏర్పాటు చేశారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట కేజీబీవీ, కళాశాలలో ఫిజిక్స్, మాథ్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులను బోధించుటకు అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ శ్వేతజ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎంఎ, ఎమ్మెస్సీ, బీఈడీ విద్యార్హత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తులను నారాయణపేట కేజీబీవీలో ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు అందించాలని ప్రిన్సిపల్ తెలిపారు. పూర్తి వివరాలకు 9912989334 సంప్రదించాలన్నారు. నారాయణపేట జిల్లా కు చెందిన స్థానికత కలిగి ఉన్న అభ్యర్థులు మాత్రమే పోస్టులకు అర్హులని పేర్కొన్నారు.

## భూ బాధితులకు సరైన ధర ఇచ్చి వారిని ఆదుకోవాలి
## -కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట కొడంగల్ ఎత్తి పోతల పథకం కింద భూములను కోల్పోతున్న భూ నిర్వాసితుల 8వ రోజు కొనసాగుతున్న నిరాహార దీక్ష మద్దతు గా కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 69 కింద కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పదేళ్ల కెసిఆర్ గవర్నమెంట్ అటకెక్కిస్తే రేవంత్ సర్కార్ భూనిర్వాసితులకు అసలైన రేటు ఇవ్వకుండా అన్యాయం చేయడం కరెక్ట్ కాదన్నారు.గత ఎనిమిది రోజులుగా మున్సిపల్ పార్కు ముందు ఆయా మండలాలకి మండల కేంద్రాల వద్ద సరైన ధర కోసం పోరాటం చేస్తున్న నిర్వాసితుల న్యాయమైన ధర్మబద్ధమైన కోరిక నెరవేరే వరకు వారు జరుపుతున్న పోరాటానికి వ్యక్తిగతంగా, కాకుండా ఒక కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా భారతీయ జనతా పార్టీ నాయకునిగా అన్నిటికన్నా ముఖ్యంగా ఈ భూమి పుత్రునిగా మద్దతు ఇస్తమన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
23 జులై 2025

## గొప్ప పరిపాలన మార్గదర్శకుడు విఎస్ అచ్చితానందన్

**- సీపీఎం ఆధ్వర్యంలో కేరళ మాజీ ముఖ్యమంత్రికి ఘన నివాళి.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** పరిపాలన విధానాలలో ప్రభుత్వాలకు, ప్రజాప్రతినిధులందరికీ మార్గదర్శకంగా నిలిచిన గొప్ప పాలన మార్గదర్శకుడు వీఎస్ అచ్చితానందన్ అని, అతను అందించిన సేవలను దేశం మరిచిపోదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ లో అనారోగ్యంతో మరణించిన కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో భూ సంస్కరణలు పకడ్బందీగా అమలుచేసి,భూమిలేని పేదలందరికీ భూమిని పంచిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ విఎస్ అచ్యుతానందన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రంగన్న, బాలకృష్ణ, విష్ణు, రామాంజనేయులు, నరసింహ, ఎల్లప్ప, లక్ష్మన్న,కృష్ణ, వీరేష్, బాషా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఊపిరి ముచ్చర్ల సత్యనారాయణ.

**- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** హైదరాబాదులోని రవీంద్ర భారతిలో తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమకారుడు కవి గాయకుడు వాక్యకారుడు వైతాళికుడు అయిన మాజీ మంత్రివర్యులు సంఘం రెడ్డి ముచ్చర్ల సత్యనారాయణ 1958లో పంచాయతీల వ్యవస్థ వచ్చిన సందర్భంగా "సత్తన్న పంచాయితీ పాట ఆవిష్కరణ" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క, మరియు పెద్దపల్లి మాజీ ఎంపీ. వెంకటేష్ నేత,ప్రొఫెసర్ తిరుమలరావు, అరుణోదయ సాంస్కృతిక సారథి విమలక్క,గద్దర్ కుమారుడు సూర్యం, గాయకుడు గద్దర్ నర్సన్న, వరంగల్ శీనన్న,దరువు అంజన్న,దరువు ఎల్లన్న, అంతడుపుల నాగరాజు, నలిగంటి శరత్,గిద్దె రాంనర్సయ్య, వరంగల్ తీన్మార్ రవి తదితరులతో పాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముచ్చర్ల సత్యనారాయణ పంచాయితీ పాట ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లిరాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క మరియు తెలంగాణ క్రాంతిదళ్ రాష్ట్ర వ్యవస్థాపకులు తెలంగాణ ఉద్యమ నేత డాక్టర్. సంఘంరెడ్డి పృథ్వీరాజ్ యాదవ్ గారి చేతుల మీదుగా ముచ్చర్ల సత్తన్న పంచాయితీ పాట జ్ఞాపికను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వైతాళికుడు నీతి,నిజాయితీ,నిక్కచ్చిగా పోరాడిన యోధుడు గొప్ప స్వరూపుడని అన్నారు. కవిగా, రచయితగా, వక్తగా, అపారమైన అనుభవమున్నోడు సంజీవ రెడ్డి మామ పాట ఇప్పటికీ తనతో కలిసి తిరిగిన ఉద్యమకారుల నోట పలుకుతుందంటే ఆ సాహిత్య పదునెమిటో అర్థం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు మరియు మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా నుంచి ఉచిత బియ్యం నిరంతరంగా పంపిణీ చేస్తున్నది కేంద్ర ప్రభుత్వమే బలిగేర శివారెడ్డి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని డికె. బంగ్లా లో గద్వాల మండల అధ్యక్షుడు టి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో గద్వాల మండల కార్యశాల ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బలిగేర శివారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బలిగేర శివారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి బడ్జెట్ నేరుగా గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వ నిధులే అందులో భాగంగా కరోనా నుంచి ఉచిత బియ్యం నిరంతరంగా పంపిణీ చేస్తున్నది , రైతు వేదికలు ,పల్లె ప్రకృతివనం ,వైకుంఠదామలు, టాయిలెట్స్, ఎరువుసబ్సిడీ, పీఎం విశ్వకర్మ,ముద్రలోన్స్, సిసి రోడ్లు వీధి బలుపులు అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వమే అదేవిధంగా దేశ రక్షణలో కూడా మన దేశం చాలా సురక్షితంగా ఉన్నది మొన్న జరిగిన పహల్గాం దాడిలో కూడా చర్యకు ప్రతి చర్య పాకిస్తాన్లో వారి ప్రాంతాలలో నడిబొడ్డున బాంబులు పేల్చి వాళ్ళ స్థావరాలను మట్టి పెట్టిన ఘనత మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ అక్కల రమ దేవి , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దాస్ నరేష్ గౌడ్ అశోక్ రెడ్డి వెంకటమ్మ పర్వతం రెడ్డి సీనయ్య మధుసూదన్ రెడ్డి బాబు కే శీను మహేష్ రాజు రామకృష్ణ మల్లికార్జున బద్రి రఘు నాగరాజు భాస్కర్ రెడ్డి ఓంకార్ గోవర్ధన్ నర్సింలు రాము శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత, బాలల సంక్షేమంపై అవగాహన



**మక్తల్ మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నరసింహులు, అనిత జెండర్ స్పెషలిస్ట్, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా నరసింహులు మాట్లాడుతూ బాల్య వివాహ చట్టాలపై అవగాహన కల్పించారు. "అమ్మాయిలను రక్షిద్దాం, అమ్మాయిలను చదివిద్దాం" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ చదువుకునేలా చూడాలని పిలుపునిచ్చారు. విద్య కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. పిల్లల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1098 (24/7 అందుబాటులో ఉంటుంది) గురించి తెలియజేశారు. ఈ నంబర్‌కు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టాలని, సోషల్ మీడియా దుష్ప్రభావాలకు దూరంగా ఉండాలని సూచించారు. నేటి సమాజంలో విద్య ఆవశ్యకతను నొక్కి చెబుతూ అమ్మాయిలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని, లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నత జీవితాన్ని ఏర్పర్చుకోవాలని అన్నారు.జెండర్ స్పెషలిస్ట్ అనిత మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల క్రమశిక్షణ, చదువుపై దృష్టి సారించాలని, వారికి తగిన సమయం కేటాయించాలని కోరారు. పిల్లలను బాల కార్మికులుగా కాకుండా విద్యావంతులుగా చూడాలని సూచించారు. "బేటీ బచావో, బేటీ పఢావో" పథకం ముఖ్య ఉద్దేశ్యం లింగ నిష్పత్తిని పెంచడం అని, ప్రతి అమ్మాయి చదువుకొని తన కాళ్ళ మీద నిలబడాలని, తల్లిదండ్రుల మాట వినాలని, లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాని కోసం కృషి చేయాలని అన్నారు. వయస్సు పైబడిన వారిని ఎవరూ పట్టించుకోనట్లయితే 14567కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడం ద్వారా వారిని వృద్ధాశ్రమానికి తరలించి సంరక్షిస్తారని తెలిపారు.లక్ష్మీకాంత్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతను హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయి వాడటం వల్ల కలిగే నష్టాలను, అవి జీవితాలను ఎలా నాశనం చేస్తాయో వివరించారు. యువతను లక్ష్యంగా చేసుకుని ఈ మాదక ద్రవ్యాలు ప్రబలుతున్నాయని, వాటికి బానిసలు కాకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మంచిగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ నరేష్, హరి చంద్ర, జాగిర్, సులోచన, రాజేశ్వరి, కళాశాల బృందం పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు యోధునికి కడసారి నివాళ్లు



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కేరళ మాజీ సీఎం కమ్యూనిస్టు దిగ్గజ నేతల్లో ఒకరైన వెళి కాయక్తు శంకరం వి ఎస్ అచ్చితానందన్ నిన్న మధ్యాహ్నం కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో తుది శ్వాస విడిచిన ఆ పోరాట యోధునికి సిపిఎం పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా కడసారి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వర్ధన్ పర్వతాలు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో అత్యంత ప్రజా ధరన కలిగిన నేతలలో ఒకరిగా రాజీలేని పోరాట నేతగా కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ వీఎస్ అచ్యుతానందన్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు జిల్లా కమిటీ సభ్యులు నరసింహ పొదిల రామయ్య మండల కమిటీ సభ్యులు సురేష్ నాయకులు మధు సుభాష్ మల్లికార్జున్ లక్ష్మయ్య మురళి నరసింహ సత్యం చారి కురుమూర్తి వెంకటయ్య కృష్ణయ్య బాలయ్య రాఘవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు





**వంగూరు మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని మిట్ట సదగోడు గ్రామంలో అర్హులైన నిరుపేదలకు మంజూరైన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదవాడి ఆత్మగౌరవ ప్రతీకగా నూతన రేషన్ కార్డుల జారీకి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.మిట్ట సదగోడు గ్రామంలో స్వర్గీయ పాండురంగారెడ్డి కృషి వలన మాడల్ విలేజ్ తో పాటు అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డు గల నిరుపేదలందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని అందిస్తున్నామన్నారు. దీంతోపాటు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు సంఘంలోని సభ్యురాలు ప్రమాదవశాత్తు మరణిస్తే భీమాను వర్తింప చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మురళీమోహన్ ఎంపీడీవో బ్రహ్మచారి పంచాయతీరాజ్ డి ఈ చంద్రకళ ఏఈ మణిపాల్ ఎలక్ట్రిసిటీ ఏఈ మేఘనాథ్ సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి మాజీ సర్పంచులు అల్వాల్ రెడ్డి పరశురాములు మాజీ ఎంపిటిసి రమేష్ గౌడ్ అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య హర్షిత్ రెడ్డి కాంట్రాక్టర్స్ నాగార్జున రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించడానికి వెళితే పాఠశాల లోపలికి అనుమతించడం లేదు మాజీ ఎమ్మెల్యే బీరం.



**పెద్దకొత్తపల్లి, మేజర్ న్యూస్:** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల లో గత రెండు రోజుల క్రితం విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి నేడు విద్యార్థులను పరామర్శించడానికి వెళ్లారు. పాఠశాల గేటు తాళం వేసి ఉండడంతో అక్కడే నిలబడి పాఠశాల గేటు ఓపెన్ చేయాలని కోరడంతో పాఠశాల లోపలికి రావడానికి పర్మిషన్ లేదని, విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ అకుల్ తెలిపారు. లోపలికి ప్రవేశాన్ని నిరాకరించడంతో మాజీ ఎమ్మెల్యే ప్రజాస్వామ్యంలో పరామర్శించడానికి కూడా అనుమతించకపోవడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అస్వస్థతకు గురై మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆ స్వస్థతకు కారణమైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురైతే జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్, సోషల్ వెల్ఫేర్ అధికారులు ఎక్కడని ప్రశ్నించారు. విద్యార్థులను పలకరించడానికి, పాఠశాల ఆవరణను పరిశీలించడానికి వచ్చిన మాకు లోపలికి ప్రవేశాన్ని నిరాకరించడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మళ్లీ ఇటువంటి సంఘటనలు నియోజకవర్గంలో జరిగితే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించి, సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని పాఠశాల టీచర్లకు, ప్రిన్సిపాల్ కు సూచించారు, మాజీ ఎమ్మెల్యే పాఠశాల నుండి బయలుదేరుతున్న సమయంలో ప్రిన్సిపాల్ లోపలికి రావాలని కోరగా నిరాకరించి అక్కడి నుంచి అక్కడే వెళ్లిపోయారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పెద్దకొత్తపల్లి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి



**పెద్దకొత్తపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతున్న టీ శేఖర్ నాగర్ కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో జావలిన్ త్రో విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల పీడి బాలసుబ్రమణ్యం తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి టీ శేఖర్ ను మండల ఎంఈఓ శ్రీనివాసరెడ్డి అభినందించారు. పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు వెన్నంటి ప్రోత్సహిస్తున్న పిడి బాలసుబ్రహ్మణ్యం అభినందిస్తున్నామని తెలిపారు. పెద్దకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు క్రీడలపై ఆసక్తి కనబరుచుతూ మండల ఎంఈఓ శ్రీనివాసరెడ్డి మార్గదర్శకత్వంలో పిడి బాలసుబ్రమణ్యం విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తుండడం శుభపరిణామమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. విద్యార్థి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి టీ శేఖర్ ను పాఠశాల ఉపాధ్యాయులు మండల పిఈటిలు, పీడీలు అభినందించారు. విద్యార్థులు సేకరణ ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు సూచించారు. పాఠశాల క్రీడాస్థలంలో విద్యార్థులకు వివిధ వసతులు కల్పించవలసి ఉందని దాతలు ముందుకు రావాలని పిడి బాలసుబ్రమణ్యం కోరారు.

## కేరళ మాజీ ముఖ్యమంత్రి సీపీఎం అగ్రనేత అచ్చుతానందన్ కు ఘన నివాళి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** సీపీఎం వ్యవస్థాపకుల్లో ఒకరు కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్చుతానందన్ కు దామరగిద్ద మండల కేంద్రం లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ మాట్లాడుతూ అయన ఏడు దఫాలు ఎమ్మెల్యే గా అసెంబ్లీ లో ప్రతిపక్ష నాయకులుగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సీపీఎం పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన సీపీఎం అగ్రనేత మరణించడం సీపీఎం పార్టీ కే కాదు దేశం లో ఉన్నా వామపక్ష ఉద్యమానికి తీరని లోటని అన్నారు. అయన జీవిత కాలం మొత్తం పేదల కార్మికుల రైతుల పక్షాన నిలబడి పోరాడిన యోధుడు అని అన్నారు. అచ్చుతానందన్ ఆశయాసాధనను సీపీఎం శ్రేణులు ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమం లో సీపీఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్,నాయకులు మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, జోషి,మహేష్, నర్సప్ప, భీంసేన్ పాల్గొన్నారు.

## రహదారి వెంట రాకపోకలకు అవస్థలు



**తెలకపల్లిమేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రం లోని ప్రధాన రహదారి వెంట మురుగునీటి గుంతలు ఏర్పడి వాహనదారులు పాదచర్ల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడింది. ఎస్బిఐ బ్రాంచి,మండల సముదాయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శివాలయం క్రాస్ రోడ్డు, హనుమాన్ విగ్రహం, కళాశాల క్రాస్ రోడ్డు, తదితరచోట్ల మురుగునీరు పారుతూ గుంతల మయంగా మారింది. ఈ క్రమంలో వాహనదారులు ప్రమాదాల గురవుతున్నారు, కొంతకాలంగా సమస్యపై ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా తమకు ఏమి పట్టనట్టు వివరిస్తున్నారు. ప్రధాన రహదారి వెంట అచ్చంపేట నాగర్ కర్నూల్ వెళ్లే అధికారులు, నాయకులు సమస్యను దర్శిస్తున్న తమకు ఏమీ పట్టనట్టు ఉదాసీనత వైఖరి అవలంభిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రధాన రహదారి వెంట ఏర్పడిన గుంతలను మొరం మట్టిని తరలించి సరి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ఊరిలో నుంచి వచ్చే మురికి కాలువల మీరు సాఫీగా ముందుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్తున్నారు.

## అంబులెన్స్ లోనే ప్రసవం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అంబులెన్స్ లో మహిళా ప్రసవించిన ఘటన నారాయణపేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మొగులమ్మకు మంగళవారం తెల్లవారుజామున పురిటి నొప్పులు రావడంతో 108 కి సమాచారం రావడంతో హుటాహుటిన అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. ఈఎంటి శిరీష పైలెట్ మాణికప్ప సకాలంలో తగిన చర్యలు తీసుకొని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని వెల్లడించారు.

## భవసార క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో భవాని మతకు ప్రత్యేక పూజలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో బావసార క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో 45వ ఆషాడ పూజ ఘనంగా నిర్వహించారు ఉదయం తెల్లవారుజామున భవాని మాత దేవాలయంలో అమ్మవారి కి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ మాసము బోనాల పండుగ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా 45వ సంవత్సరం కావడంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేస్తామని భావాసర్ ప్రెసిడెంట్ బోడికే సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మహిళ కమిటీ సభ్యురాలు ప్రెసిడెంట్ నౌలే రంజన మాట్లాడుతూ... 45 సంవత్సరాలుగా ఈ బోనాల పండుగ చేయడం ఆనవాయితీగా వస్తుందని భావాసర్ సమాజ్ కుటుంబాలు తుల్జాపూర్ భవాని మాతకు కొలుస్తారని ఆ అమ్మ దయ కృప లతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అలాగే అమ్మవారి ఓడి నింపే కార్యక్రమం కూడా జరుపుతామని,వస్త్ర సేవ అలంకరణ కూడా నిర్వహిస్తామని మహిళలు సంస్కృతిక కార్యక్రమాలతో జరుపుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ కమిటీ సభ్యురాలు వైస్ ప్రెసిడెంట్ మహేంద్ర కార్ విజయలక్ష్మి కోశాధికారి నీంకర్ మాధురి సెక్రెటరీ నవ్వులే అనసూయ గాయత్రి పద్మ పట్కే లక్ష్మి బాయ్ డగే విజయలక్ష్మి అనిత ప్రియాంక అరుంధతి సులకే నరసింహారావు శ్రీనివాసరావు అంబదాస్ రావు రాధా కిషన్ సందీప్ సత్య కుమార్ శోభన్ బాబు నాందేవరావ్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికలో వనపర్తి లో బిజెపి జెండా ఎగరవేదం

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ**



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్ర రావు ఆదేశాల మేరకు మంగళవారం రోజు నాగవరం తండాలోని శ్రీనిధి బ్యాంకెట్ హాల్ లో మండల అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై మండల స్థాయి కార్యశాల నిర్వహించడం జరిగింది మండల కార్యశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేస్తూ పోటీ చేయబోయే అభ్యర్థుల ఎంపిక మరియు గెలువు కోసమై అనుసరించాల్సిన ప్రణాళికను కార్యాశాలలో దిశా నిర్దేశం చేస్తూ పోటీ చేసే బిజెపి అభ్యర్థులు పక్కా ప్రణాళికతో ప్రచారం కొనసాగించి గ్రామాలలో ప్రతి ఇంటిలో ప్రచారంతో సంబంధం లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల్లో లబ్దిదారులుగా ఉన్నారనే విషయాన్ని గుర్తు చేస్తూ బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మద్దతుగా నిలబడాలని ఓటరు మహాశయులను అభ్యర్థించాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో అమలవుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ రక్షణ ఆరోగ్య మరియు మౌలిక వసతుల కల్పన ద్వారా దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మూడో స్థానానికి చేరుకున్నామని మోడీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల కారణంగా 26.5 కోట్ల మంది అతి తీవ్ర బీదరికం నుండి బయటపడ్డారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔఎూ%) ఇచ్చిన నివేదికలు నరేంద్ర మోడీ సంక్షేమ అభివృద్ధి పాలనకు నిదర్శనమని కొనియాడారు. స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అబద్ధపు హామీలు ఉద్దెర గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనాలో మాత్రం పూర్తిగా వైఫల్యం చెంది రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని ప్రభుత్వం రోజువారి అవసరాల నిమిత్తం ప్రతినెల రిజర్వ్ బ్యాంకు అప్పు ఇవ్వకపోతే అడుగు ముందుకు వేయలేని పరిస్థితి రేవంత్ రెడ్డిదని 16 నెలల పాలనలోనే పూర్తిగా ప్రజా వ్యతిరేకతను మూడకట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ఘోర పరాజయం చెందుతుందని జోస్యం చెప్పారు. మండల కార్యశాలలో జిల్లా ఉపాధ్యక్షులు స్థానిక ఎన్నికల మండల ప్రభారీ బండారు కుమారస్వామి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి స్థానిక ఎన్నికల మండల కన్వీనర్ జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు పోలేమోని బాలరాజ్ ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్ నాయకులు పెద్దబూది రాజేందర్,కొత్ర రాజేష్,కొమారి అంజి ,కాత్రావత్ వెంకటేష్ నాయక్,లక్ష్మీ కాంత్ రెడ్డి, చిన్నయ్య యాదవ్,దేశినేని సత్యనారాయణ రావు,రాకేష్ రెడ్డి, వారాల సంపత్,మంద సోమన్న,చింతకాయల అంజి, తిరుమలేష్,లక్ష్మారెడ్డి,వెంకటేష్ మధుసూదన్ రెడ్డి,కర్ణాకర్ పాల్గొన్నారు.

## దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

**- కేసు చేదించిన సిబ్బందిని అభినందించిన ఎస్పీ టి శ్రీనివాసరావు**



**గద్వాల్ ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇద్దరు అరెస్టు, 15 లక్షల విలువ గల సిగరేట్స్ కాటన్ బాక్సులు, రెండు మొబైల్స్, ఒక వ్యాన్ ( మారుతి ఏకో), ఇనుప రాడ్ స్వాదీనం. కేసు వివరాల్లోకి వెళితే తేది 12:07:2025 బి.వినయ్ కుమార్ తండ్రి బాలరామ్ శెట్టి, వయస్సు : 42 సంవత్సరాలు, వృత్తి: బిజినెస్, వెంకటాపురం గ్రామం, అయిజ మండలం. అను వ్యక్తి అయిజ పోలీస్ స్టేషనకు వచ్చి తాను అందజా రెండు సంవత్సరాల నుండి జయలక్ష్మి ఏజెన్సీ నడుపుతున్నానని. ఎవరో గుర్తు తెలియని దొంగలు తన షాపులో దొంగతనం చేసారని. ఇట్టి సంఘటనపై చర్య తీసుకోని న్యాయం చేయాలని పిర్యాదు ఇవ్వగా అయిజ ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేయగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాంతి నగర్ సిఐ టాటా బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ప్రారంబించడం జరిగింది. కేసు వివరాల్లోకి వెళితే రతన్ లాల్ తండ్రి పూర రామ్, వయస్సు: 42 సం:లు, కులం: కుమార్, వృత్తి: క్యాటరింగ్ వర్క్,బితులా గ్రామం, పైల జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం. బీర్బల్ బిష్ణయ్ తండ్రి సోగరామ్, కులం: బిష్ణవ్, వృత్తి: వ్యవసాయం, గ్రామం జలోర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం. (అబ్బాండింగ్) జగ్దీష్ తండ్రి మంగిలాల్, వయస్సు: 25 సం:లు, కులం: బిష్ణోవ్, వృత్తి: వెల్డింగ్ వర్క్ వర్క్, గునదేవ్ గ్రామం, జలోర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం. ప్రధాన నిందితులు ఏ1, ఏ2, మరియు ఏ3 లలో ఏ1 మరియు ఏ2 మంచి స్నేహితులు గతంలోనూ పలు దొంగతనాలకు పాల్పడి, ఆయా కేసుల్లో జైలు శిక్ష అనుభవించిన వారు కాగా, ఏ2 మరియు ఏ3 మామ%-%అల్లుళ్లు. ఈ ముగ్గురూ కలిసి మళ్లీ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో దొంగతనాలు చేయాలని నిశ్చయించుకున్నారు. ఈ ఉద్దేశ్యంతో వారు బీర్బల్ పేరిట ఉన్న మారుతి సుజుకి ఈకో వ్యాన్ ను ఉపయోగిస్తూ బెల్గాం నుండి తెలంగాణ రాష్ట్రం, గద్వాల్ జిల్లా, అయిజ పట్టణానికి వచ్చారు. అక్కడ స్థానికంగా సిగరెట్ కాటన్ బాక్స్‌లను షాప్‌లకు ఎక్కడి నుండి సరఫరా చేస్తారో రక్కీ చేసి, జయలక్ష్మి ఏజెన్సీ నుండి సరఫరా జరుగుతుందని తెలుసుకున్నారు. షాప్ చుట్టుపక్కల ఎవరూ లేకపోవడం గమనించి, దొంగతనం చేయడానికి అనువుగా ఉందని భావించి తిరిగి రాయచూర్‌కి వెళ్లిపోయారు. తేదీ 11.07.2025 రాత్రి సుమారు 10:00 గంటలకు, ఏ1,ఏ2 మరియు ఏ3 ముగ్గురూ కలిసి తమ వ్యాన్లో అయిజకు వచ్చారు.తేదీ 12.07.2025 తెల్లవారుజామున 2:40 గంటల సమయంలో, జయలక్ష్మి ఏజెన్సీ వద్దకు చేరుకొని, బీర్బల్ కారులోనే ఉండి ఎవరైన వస్తున్నారో చూశాడు. ఏ1 కారులోనుంచి దిగి షాప్ దగ్గరికి వెళ్లి, ముందున్న సీసీటీవీ కెమెరా దిశను మార్చాడు, తద్వారా వీడియోలో దొంగతనం నమోదు కాకుండా చూడటానికి ప్రయత్నించాడు.ఆ తరువాత ఏ1 మరియు ఏ3 ఇద్దరూ కలిసి షాప్ పక్కనే ఉన్న ఇంటి తలుపుల తాళాలను రాడ్ సహాయంతో పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. ఇంట్లోని కిచెన్ రూమ్ లో ఉన్న సిగరెట్ కాటన్ బాక్స్‌లను తీసుకొని వచ్చి, బీర్బల్ ఉన్న కార్ వద్దకు తీసుకువచ్చారు. వాటిని కారులో లోడ్ చేశారు. దీని అనంతరం వారు అక్కడి నుండి ఏరగెరి మార్గం ద్వారా రాయచూర్‌కి పరారయ్యారు. అక్కడికి వెళ్లిన తర్వాత, సిగరెట్ కాటన్ బాక్స్‌లను తీసుకొని విక్రయించడానికి బయలుదేరాడు. అట్టి సరుకును బెల్గాం లో అమ్ముదామని, అక్కడికి వెళ్లి మాట్లాడతానని చెప్పి అక్కడికి వెళ్ళిపోయాడు. అయితే, రాయచూర్ పరిసరాల్లో తమ ఈకో కారులో తిరుగుతుండగా టి.శ్రీనివాస రావు, ఐపీస్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జోగుళాంబ గద్వాల జిల్లా వారి ఆదేశాల మేరకు, వై.మొగిలయ్య, డిఎస్పి గద్వాల స్వీయ పర్యవేక్షణలో టాటా బాబు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శాంతినగర్ మరియు శ్రీనివాస రావు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అయిజ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసి నిందితులని రాయచూర్లో గుర్తించి తేదీ 21-07-2025 సాయంత్రం 17:30 గం:ల సమయంలో ఏ1%ఒ%ఏ3 పట్టుకొని వారిని అరెస్టు చేసి పైన తెలిపిన సిగరెట్ కాటన్ బాక్స్ లను, మారుతీ ఈకో వ్యాన్ ను, రెండు సెల్ ఫోన్ లను స్వాదినం చేసుకోవడం జరిగింది. ఏ2 పరారీలో ఉన్నాడు త్వరలో పట్టుకోవడం జరుగుతుంది.ఈ కేసును ఛేదించడం లో ప్రతిభ చూపిన పి. శ్రీనివాస రావు, ఎస్సై ఐజ, ఎస్సై సూకూర్ ఐటీ-సెల్, రంజిత్, హెచ్ సి -1906, ఏ వై ప్రసాద్ పిసి -2520, గోవిందు పిసి 813, రవి కుమార్ పిసి -1030, శ్రీను హెచ్ జి -138 లను మరియు ఐటీ-సెల్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభిన%శీ%ధించారు.



## రెండో రోజు కొనసాగిన సిపిఎం సర్వే



**పాలమూరు మేజర్ న్యూస్ :** దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ ల్లో నెలకొన్న సమస్యల పై సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు ఆధ్వర్యంలో చేపట్టిన సర్వే రెండో రోజు కొనసాగింది. మంగళవారం దివిటిపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలోని శివాలయం, పోచమ్మ గుడి, కమాన్ వీధుల్లోని ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని సీసీ రోడ్డు ఇరువైపుల ఇళ్ల మధ్యలో రోడ్డు వే నందున తమ ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ఇబ్బందుల పాలవుతున్నామని, సీసీ రోడ్డు ఎత్తుగా ఉండటం మూలంగా పైనుంచి వరద , బురద మట్టి ఇళ్ల ముందుకు కొట్టుకొచ్చి నడవడానికి వీలు లేకుండా ఉందని, పట్టించుకునే నాధుడే లేడని సిపిఎం నాయకులు ముందు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కమిటీ సభ్యులు రాజ్ కుమార్, కడియాల మోహన్ మాట్లాడుతూ రెండు రోజులు గా సిపిఎం ఆధ్వర్యంలో సర్వే చేపడుతున్నామని, కాలనీలో నెలకొన్న ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. గత పాలకులు, అధికారులు ముందు చూపు లేకుండా కనీసం నేలను చదును చేయకుండా 10 ఫీట్ల ఎత్తులో సిసి రోడ్డు వేశారన్నారు. అంతర్గత రోడ్లు వేయలేదని, నాణ్యతలేని, అస్తవ్యస్తమైన డ్రైనేజీ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కూలినాలి చేసుకునే పేదలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని,లేదంటే ప్రజలను సమీకరించి పరిష్కారం చేసే వరకు పోరాటం చేస్తామన్నారు .దివిటిపల్లి కాలనీ వెళ్లేందుకు సీసీ రోడ్డు వేయాలని, ఎన్ హెచ్ 44 రోడ్డు నుండి కమాన్ వరకు బి టి రోడ్డు వేయాలని, మంచినీటి ని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం డబల్ బెడ్ రూమ్ శాఖ కార్యదర్శి, భాను ప్రసాద్, కళావతి, రాజు,ఉమార్ , శంకరమ్మ, నాగమణి, వెంకటేష్,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలు... మరో అప్డేట్




**మల్లకల్ మేజర్ న్యూస్:** తెలంగాణ పంచాయతీ ఎన్నికలకు కొత్త ఓటర్ల లిస్టును సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ నిర్ణయించినట్లు తెలుస్తోంది. పంచాయతీలు, వార్డుల సంఖ్య పెరుగుతుండటంతో ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని వార్డుల వారీగా ఓటర్ల జాబితాను రూపొందించే అవకాశం ఉంది. ఇప్పటికే ఓటర్ల జాబితా సిద్ధమవ్వగా పంచాయతీలు, వార్డుల సంఖ్య పెంచాలని డిమాండ్లతో కొత్త ఓటర్ లిస్టు రూపకల్పనపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది.

## మొక్కజొన్నకు"కత్తెరపురుగు"దెబ్బ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రైతులు అధిక శాతం ఖరీఫ్ పంటగా మొక్కజొన్నను వండిస్తున్నారు. మంగళవారం తీగలపల్లి చుట్టుపక్కల గ్రామాలలోని పంటలను పరిశీలించగా మొక్కజొన్నకు కత్తెర పురుగు తెగులు సోకి పంట తీవ్రంగా నష్టం కలిగిస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ కత్తెర పురుగు నివారణ గురించి ఎంఏఓ కృష్ణ కిషోర్ వివరణ కోరగా"కొరాజెన్"50మీ.లీ మందును 200లీటర్ల నీటిలో కలిపి మొక్కజొన్న పంటకు పిచికారి చేయాలని తెలిపారు.

## వైభవంగా మైసమ్మా ఉత్సవం

### అన్నదాన ఏర్పాటు చేసిన గద్దె గూడెం నవీన్ కుమార్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిలకొండలో గ్రామ దేవత అయిన మైసమ్మ ఉత్సవం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు మైసమ్మకు గ్రామస్తులు ప్రత్యేక అలంకరణ చేసి గ్రామంలో ఊరేగింపు తీశారు. భాజా భజంత్రీల మధ్య నృత్యాలతో మైసమ్మ ఉత్సవాన్ని వైభవంగా జరిగింది. వచ్చిన భక్తులకు కోయిలకొండ గ్రామానికి చెందిన గద్దె గూడెం నవీన్ కుమార్ అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామస్తులు సతీష్, వై సూరి గౌడ్, రాములు గౌడ్, రమేష్ గౌడ్, బా ల్ రాజు గౌడ్, భరత్ గౌడ్, తిరుపతి గౌడ్, నవీన్, బొట్టు శ్రీను, ఆంజనేయులు, హరిలాల్, అశోక్ , చిన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా పోచమ్మ దేవి బోనాల ఉత్సవం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ శ్రీకృష్ణ నగర్ లో వెలసిన శ్రీ పోచమ్మ దేవి ఆలయంలో మంగళవారం భక్తులు అంగరంగ వైభవంగా పోచమ్మ దేవి బోనాల ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆరోజు ఉదయం నుంచి భక్తులు పోచమ్మ దేవి ఆలయానికి చేరుకొని తమ తమ మొక్కుబడులను సమర్పించుకున్నారు. సాయంత్రం ఐదు గంటలకు పట్టణంలోని బీరప్ప, ఎల్లమ్మ దేవర్ల నుంచి కురుమలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి బోనాలతో అమ్మవారికి సమర్పించే నైవేద్యాలను మహిళా భక్తులు నెత్తిన పెట్టకొని ఊరేగింపు చేశారు. కురువ డప్పులతో ఊరేగింపు చేస్తూ సాయంత్రం 7:00 గంటలకు పోచమ్మ దేవి ఆలయానికి చేరుకుని మొక్కుబడులను సమర్పించుకున్నారు. యాదవులు, కురుమలు వేరు వేరుగా ఊరేగింపు చేసి పోచమ్మ దేవి ఆలయానికి చేరుకొని పొట్టేళ్లను, మేకలతో, కోళ్లతో మొక్కుబడులను చెల్లించుకున్నారు. పోచమ్మ దేవి బోనాల ఉత్సవంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు తాటికొండ రమేష్, వెంకట్ రెడ్డి, విష్ణు, నరసింహ తదితరులు పాల్గొని భక్తులకు ప్రత్యేక సౌకర్యాలను కల్పించారు.

## స్వామినాథన్ సిఫారసులను అమలు చేసి, చట్టం చేయాలి, దేశ రైతంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ని మండల జనరల్ బాడీ సమావేశానికి ఆహ్వానితులుగా వచ్చిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి సలీం సార్ , మాట్లాడుతూ దేశంలో ప్రధానంగా 55% రైతంగం వ్యవసాయ రంగం పైన ఆధారపడి జీవిస్తున్నారు . రైతు వ్యవసాయాన్ని నమ్ముకొని తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అలాంటి రైతు వ్యవసాయంలో పెట్టిన పెట్టుబడి తిరిగి రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడు. పాలకవర్గాలు రైతే దేశానికి వెన్నెముక అని చెబుతున్నప్పటికీ రైతుని ఆదుకునే పరిస్థితి లేదు.వ్యవసాయ రంగాన్ని నమ్ముకున్న రైతు బతికే పరిస్థితి లేదు . కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు భూమి ని కట్టబెట్టి అలాగే కార్పొరేట్ వ్యవసాయం పేరుతో రైతులను కూలిగా మారుస్తున్నది. గిట్టుబాటు లేక పంట కు పెట్టిన పెట్టుబడి రాదు.ప్రభుత్వాలు అంచనా ప్రకారం ఒక్క ఎకరా వరి కిఅయ్యే ఖర్చు 30000 పైన అవుతుంది. గిట్టుబాటు ధర లేక రైతు నష్టపోతున్నాడు. రోజు రోజుకు రైతు భూమి ని వదిలేసే దిశగా నేటి ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నారు .పెట్టుబడిదారులకు ఇచ్చినటువంటి రుణాలను మాపి చేసింది. దేశంలో ఉన్నటువంటి రైతులకు రుణమాఫీ చెయ్యనేలేదు. అందుకనే రైతు పక్షాన నిలబడి, రైతంగ సమస్యలకై నిరంతరం పోరాడాలని మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెన్నప్ప , హాజరయ్యారు. ఈ నూతన కమిటీకి అధ్యక్షులు చంద్రాములు, ఉపాధ్యక్షులు, బాబు, ఎల్ గోవిందు ప్రధాన కార్యదర్శి అంజప్ప, సహకార దర్శి నాగప్ప, చిన్న రాజు కోశాధికారి బాలు మొత్తం 15 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశానికి పి వై ఎల్ జిల్లా కార్యదర్శి సిద్ధ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మల్లేష్, పొర్ల నరసింహ మండలంలోని వివిధ గ్రామాల నుండి రైతు సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న చిన్న కొత్తపల్లి నాయకులు




**పెద్దకొత్తపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో బీఆర్ఎస్ విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు గణేష్ రావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల ముఖ్య కార్యకర్తలు రావాలని పిలుపునివ్వగా చిన్నకొత్తపల్లి నుండి సుజీవన్ రావ్, యాటగిరి రాజమౌళి, కటిక సత్యం ఆధ్వర్యంలో సమావేశానికి తరలి వెళ్లి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వెంటనే తామంతా కలిసి పనిచేస్తామని అధినాయకుని కలిసి తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చామని నాయకులు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసేందుకు చిన్నకొత్తపల్లి ప్రజలు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను, పనిచేస్తున్న విధానాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లె పోగు, స్వామి సీనియర్ నాయకులు తోకలి వెంకటేష్, తోకలి బాలరాజు, గడ్డమీది సత్యం, కాటేపాగ నరసింహ, న్యాయవాది కాటేపాగ ఎలేందర్, గడ్డమీది సత్యం, వెంకటస్వామి, చిన్న ఈదులయ్య, చెల్లెపాటి నరసింహ, చెల్లెపాటి మహేశ్వరం, తోకలి విష్ణు, శ్రీనివాసరావు, చెల్లెపాటి ఐక్కన్న, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధమే ప్రాణాలు తీసింది.



**పెద్దకొత్తపల్లి, మేజర్ న్యూస్:** కల్వకల్ గ్రామానికి చెందిన దామోదర్ గౌడ్ (48) హత్య కేసు పరిణామాలు కలకలం రేపుతున్నాయి. తేది 12.07.2025 ఉదయం నుంచి కనిపించకుండా పోయిన దామోదర్ గౌడ్ మృతదేహం అదే రోజు మధ్యాహ్నం సింగోటం శ్రీవారి సముద్ర చెరువులో లభ్యమైంది.తద్వారా ప్రారంభమైన మ్యాన్ మిస్సింగ్ కేసు, దర్యాప్తులో విచిత్ర మలుపులు తిరిగింది. భర్త హత్యకు గల కారణంగా తన భర్తకు బుసిగారి బిచ్చయ్య భార్య వెంకటమ్మతో అక్రమ సంబంధం ఉండటం వల్లే ఈ దారుణం జరిగిందని భార్య నిర్మల గౌడ్ అనుమానం వ్యక్తం చేసింది.పోలీసుల దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, బిచ్చయ్య, అతని కుమారుడు కురుమయ్య, భార్య వెంకటమ్మ, మరియు మిత్రుడు పెబ్బేటి వెంకటస్వామిలు కలిసి తేది 12.07.2025 న ఉదయం 1:30 గంటల సమయంలో దామోదర్ గౌడ్ను కట్టెలతో కొట్టి హత్య చేసినట్లు అంగీకరించారు. అనంతరం మృతదేహాన్ని %ఖూ×% కాలువలో పడవేసినట్లు విచారణలో వెల్లడయింది. అదే శవం సముద్ర చెరువులో తేలింది.నిందితులైన బిచ్చయ్య, కురుమయ్య, వెంకటమ్మ, వెంకటస్వామిలను పోలీసులు తేది 21.07.2025 ఉదయం 9:00 గంటలకు అరెస్ట్ చేసి విచారించగా, వారు నేరాన్ని ఒప్పుకున్నారు. కేసు మర్డర్ కేసుగా (103(1), 238 %భీ/ః 3(5) దీఖూ% ప్రకారం) మారుస్తూ పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ సంఘటన కల్వకల్ గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## నేడు విద్యాసంస్థల బంద్ పాఠశాలలు జూనియర్ కళాశాలలు




**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జులై 23న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మాగాణి ప్రశాంత్ మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల నేత చింతల నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. పెండింగు స్కాలర్ షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను, ఎంఈఓ, ఈవో పోస్టులను భర్తీ చేయాలి. విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు నిధులు ఇవ్వాలి. అదే భవనాల్లో నడుస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలి. బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి. మిస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి. గురుకులాల్లో అశాస్త్రీయంగా తీసుకొచ్చిన సమయపాలన మార్చాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్, అటెండర్ పోస్టులను భర్తీ తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి. ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి.

**- గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి**




**కోడేరు, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి నేడు జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని, ఈ బందులో అత్యధిక విద్యార్థి లోకం స్వచ్ఛందంగా పాల్గొనాలని ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ కార్యదర్శి వి.రాజేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది నర కాలం గడుస్తున్న ఇంతవరకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్, గురుకుల పాఠశాలలో సొంత భవనాలు నిర్మాణం చేపట్టలేదని, అందుకు కారణంగా నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బందుకు వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాము, సాయినాథ్, ప్రదీప్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్నేష్ పూర్ రోడ్డును పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్ :** డిండిప్రాజెక్టుకు హైదరాబాద్ శ్రీశైలం హైవే రోడ్డుకు అనుసంధానంగా ఉన్న విగ్నేష్ పూర్( చాకలి గుడిసెలు) లింకు రోడ్డును అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మంగళవారం పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు అధ్వానంగా మారిన రోడ్డును ఆయన సంబంధిత శాఖల అధికారులతో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ చంద్రకళ ఏఈ మణిపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అతిథి ఉపాధ్యాయ మరియు అధ్యాపకుల కొరకై దరఖాస్తులు

**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిమామిడి గ్రామం లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అతిథి ఉపాధ్యాయ మరియు అధ్యాపకుల కొరకై అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ జి.లక్ష్మి ప్రకటనలో తెలిపారు. ఊట్కూరు కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల లో సివిక్స్, నర్సింగ్ మరియు కామర్స్ బోధించేందుకు బీఈడీ,సంబంధిత సబ్జెక్టులో పీజీ మరియు పాఠశాల స్థాయిలో హిందీ మరియు సోషల్ బోదించేందుకు ఏం ఎ,బీఈడీ లేక హెచ్.పీటీ డిగ్రీ అదేవిందం గా పీఈటీ అర్హత బీపేడ్ గల జిల్లా స్థానికత కలిగివున్న మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. జూలై 23 నుండి 26వ తేదీ వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను కస్తూర్బా గాంధీ పాఠశాల ఊట్కూరు లో దరఖాస్తులు అందించాలని... పూర్తి వివరాలకై సెల్ నెంబర్ 9652702389కు సంప్రదించాలని కోరారు.

# రేషన్ డీలర్ల సమావేశం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వివిధ గ్రామాల రేషన్ డీలర్లు ఊట్కూర్ మండల తహశీల్దార్ చింత రవికుమార్ తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కొత్త రేషన్ కార్డులు మంజూరైన లబ్దిదారులకు 2-3 రోజుల్లో మంత్రి వాకిటి శ్రీహరి గారి చేతుల మీదుగా అందించనున్నారని రేషన్ డీలర్లకు తెలిపారు. అదేవిధంగా రేషన్ డీలర్లు తమ సమస్యలను తహశీల్దార్ కు తెలియజేశారు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులతో చర్చించి, సమస్యలను త్వరితంగా పరిష్కారించేలా కృషి చేస్తానని తహశీల్దార్ గారు రేషన్ డీలర్లతో తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# కాకర్ల పహాడ్ లో పారిశుద్ధ్య చర్యలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామంను మంగళవారం జిల్లా మలేరియా అధికారి ఆదేశానుసారం మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారి అశోక్ రాజు,మండల వైద్య సిబ్బంది సందర్శించి గ్రామంలో పోషయ్య అనే వ్యక్తికి చికెన్ గున్యా వచ్చిన కారణంగా,ముందస్తు జాగ్రత్తగా చర్యలలో భాగంగా గ్రామంలో దోమల నివారణకు మందులను పిచికారి చేసి, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ రాములు,సూపర్వైజర్స్ జయశీల,విజయ,హెల్త్ అసిస్టెంట్స్ శరభలింగం,రమణ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక నూతన పద్ధతుల ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

- సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బందికి పూర్తి అవగాహన పెంచుకోవాలి
- శిక్షణ ద్వారా సిబ్బంది అన్ని రకాలుగా నిష్ణాతులు కావాలి
- అనుమానిత వ్యక్తుల సమాచారం నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం
- పోలీస్టేషన్ రైటర్స్, సీసీటీఎన్ఎస్ రైటర్లకు, పోలీసు సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించిన ఎస్పీ



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ప్రస్తుత కాలానికి అనుగుణంగా వస్తున్న నూతన పద్ధతులను ఉపయోగిస్తూ పోలీస్టేషన్లలో జరుగుతున్న టువంటి నేరాల నియంత్రణకు మరియు కేసులలో కొత్తదనం తీసుకువచ్చి కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు పని విభాగాల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లో కానిస్టేబుళ్లకు పోలీస్టేషన్ రైటర్స్, సీసీ టీఎన్ఎస్ రైటర్లు, టెక్ టీం కానిస్టేబుళు ,,కొత్త పోలీసు సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్టేషన్లో కేసులు పెండింగ్ లేకుండా పనిచేయాలని, ఎప్పటికప్పుడు కేసు వివరాలు సిసిటిఎన్ఎస్ అంతర్జాలంలో నమోదు చేయాలని కేసుల యొక్క పరిశోధనలో నాణ్యతను పెంచి ఎఫ్.ఐ.ఆర్ నుండి చార్జ్ షీట్ రిపోర్టు వరకు ఉండవలసిన మెలకువలు గురించి అనగా ఎఫ్.ఐ.ఆర్ , పంచనామా , నేరస్తుల ఒప్పుకోలు పంచనామ స్టేట్మెంట్ రికార్డు చేయు విధానము అటువంటి విషయాలను శిక్షణ ద్వారా క్షుణ్ణంగా నేర్చుకోవాలని. నూతన చట్టాలపై అవగాహన కల్పించి జరిగినటువంటి నేరానికి మరియు నేర స్థలానికి జత చేయడం విషయాలను నూతన టెక్నాలజీని వాడుకునే విషయంలో ఏ ఏ పద్ధతులని వాడవలెను తెలియజేశారు పాత కేసుల యొక్క విచారణలో ఉన్నటువంటి విషయాలు తెలియపరచి చార్జ్ షీట్ రిపోర్టు కోర్టులలో సమర్పించె వరకు ఫారిన్సిక్ సైన్స్ ను వాడుకునే విధివిధానాలను మరియు కోర్టులో వేసే చార్జ్ షీట్ తయారుచేసి విధివిధానాలను కూడా తెలియజేయడం జరిగింది.ఇట్టి శిక్షణను మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తదుపరి స్టేషన్ రైట్స్ సంబంధిత పోలీస్టేషన్లో వెళ్లిన తర్వాత తమ సిబ్బందికి మరియు సంబంధిత అధికారికి ఇట్టి శిక్షణ కాలంలో నేర్చుకుంది సవివరంగా వివరించి తెలియజేయాలని తెలియజేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కేసులలో పరిపక్వతను సాధించాలని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి అన్ని రకాలుగా శిక్షణ అందజేసి నిష్ణాతులను చేయడం జరుగుతుందని సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిష్ణాతులైన సిబ్బందిచే ప్రత్యేకంగా శిక్షణను అందజేయడం జరుగుతుందని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని కేసుల దర్యాప్తును త్వరగా పూర్తి చేయాలని ఎస్పీ అన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల పరిధి గ్రామాలలో కాలనీలలో కేసుల ఛేదన సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగ పడతాయని రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఎక్కడైనా ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని, సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని,సీసీ కెమెరాల ద్వారా ఈమధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లా అంతట ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జిల్లా పోలీసు కార్యాలయానికి అనుసంధానం చేసి పోలీస్ కార్యాలయం నుండి కేసులను ఛేదించడానికి మానిటరింగ్ చేస్తారని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి, డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, ఏహెచ్టియు ఎస్సై,అంజద్, ఐటి కోర్ టెక్నికల్ టీం సిబ్బంది, గోవింద్, రవీందర్ బాబు, పోలీసు సిబ్బంది, మహిళ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మంత్రిగారు మాకు న్యాయం చేయండి ప్లకార్డులతో భూనిర్వాసితుల నిరసన



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** నారాయణపేట - కొడంగల్ ఎత్తి పోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయపరమైన పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ, ఊట్కూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతి కార్యాలయం ముందు రైతులు ప్లకార్డలతో నిరసన కార్యక్రమాన్ని తెలుపుతూ , రైతులకు చెందిన భూములకు బేసిక్ ధరను నిర్ణయించుటకు కమిషన్ ఏర్పాటు చేయాలని, 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతి సెక్రేటరీ శ్రీనివాస్ రావుకు తమ డిమాండ్లను వినతి పత్రరూపంలో ఇవ్వడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, మోట్కర్ గోపాల్ రెడ్డి, ధర్మరాజు గౌడ్, సత్యనారాయణ గౌడ్, బాల్ రాజ్ గౌడ్, తరుణ్ కుమార్, ఆర్ఎంపీ రఘు, సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో జానయ్య కు ఘన వీడ్కోలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** గత మూడు సంవత్సరాలుగా మండల ఎంపీడీవో సేవలందించిన జానయ్య సూర్యాపేట జిల్లాలోని పెనుపాడ మండలానికి బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే.ఈ మేరకు మంగళవారం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయనకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు ,ప్రజలకు చేరే విధంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆనంతరం ఎంపీడీవో జానయ్య కు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఇంచార్జీ ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మి కి వారు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, నాయకులు విజయప్పగౌడ, పల్లె సురేష్, నాగప్ప, సంతోష్ పాటిల్, షేకప్ప గౌడ, తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ యూసుఫ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారిచే విద్యార్థులకు ఉచిత ఎడ్యుకేషనల్ కిడ్స్ పంపిణీ



**ఊట్కూరు మేజర్ న్యూస్ :** మహమ్మద్ యూసుఫ్ మెమోరియల్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ నారాయణపేట వారిచే ఉచిత ఎడ్యుకేషన్ కిడ్స్ విద్యార్థులకు అందించారు. ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ మిల్లతే ఇస్లామ్యా హై స్కూల్ ఆయుష్య సల్ఫియా హై స్కూల్ మదర్స మహమ్మదీయ సల్ఫియా స్కూల్ లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అర్ఫత్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్, టౌన్ అధ్యక్షుడు ఎంఐఎం. మహమ్మద్ జావిద్,అబ్దుల్ రషీద్, అబ్దుల్ కలీక్ , వికార్ యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -వివేక్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకులు సందడి రవీందర్ రెడ్డి




**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని సంత బజారు లో గల వివేక్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ఆస్పత్రిలో బుధవారం ప్రఖ్యాత కిడ్నీ మరియు మూత్రపిండాల వైద్యులు డాక్టర్ ఎం అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి నిర్వహకులు సందడి రవీందర్ రెడ్డి కోరారు. ప్రముఖ వైద్యులు ఆసుపత్రిలో ప్రతినెల 2 మరియు 4వ బుధవారం రోజు అందుబాటులో ఉంటారని నేడు ఉదయం 11 గంటల నుండి రెండు గంటల వరకు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఆస్పత్రిలో కిడ్నీ మూత్రపిండాలలో రాళ్లు మూత్రంలో మంట ఇన్ఫెక్షన్లు కిడ్నీ వాపు గ్యాస్ట్రబుల్ సమస్యలు ఎండోస్కోపింగ్స్ స్టోన్ సర్జరీ తో పాటు ప్రోస్టేట్ సమస్యలు పురుషుల లైంగిక సమస్యలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు సద్వినియోగం చేసుకోనే వారు కింది నెంబర్ లను సంప్రదించాలని చేయాలని ఆయన కోరారు 8019412660 మరియు 9059310903 కోరారు.

# బేస్మెంట్ బిల్లును అందజేసిన ఎమ్మెల్యేపర్నిక రెడ్డి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంగళవారం నారాయణపేట పట్టణంలోని 12వ వార్డు బహార్ పేట్ లో మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై బేస్మెంట్ నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైనా లక్ష రూపాయల చెక్కును నారాయణపేట ఎమ్మెల్యే అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారులకు దశలవారీగా బిల్లులను ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు దురుద్దేశంతో ఇందిరమ్మ బిల్లులు రావని తప్పుడు ప్రచారం చేస్తూ, ఇందిరమ్మ ఇండ్ల పథకం పై అపోహలు సృష్టి స్తున్నారని వాటిని లబ్ధిదారులు నమ్మొద్దు అన్నారు.ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేపట్టి పూర్తి చేసుకోవాలని కోరారు.రాబోయే మూడేళ్లలో నియోజకవర్గంలో ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు మంజూరు ఇస్తామన్నారు బేస్ మెంట్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులను గుర్తించి వారికి త్వరగా వారి అకౌంట్ లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పట్టణంలోనివేంకటేశ్వర కాలనీ హాయగ్రీవ టెంపుల్ దగ్గర గల పార్క్ ను 10 లక్షల రూపాయల ముడా నిధులతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా కాలనీలో కొలువైన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, గంజి ఆంజనేయులు, సిజె బెనహర్, ప్రశాంత్, యేసు, వర్ధ రవి, టంకర కృష్ణయ్య, డా.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ ఆర్ సెంటర్లో వసతులు కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు అర్%డ%అర్ కింద కేటాయించే స్థలాన్ని అన్ని వసతులతో వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండపూర్, తుమ్మల కుంట తండా, రేగడి పట్టి తండా, చిన్నగుట్ట తండా, శామ గడ్డ తండా, ఒంటి గుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రం లో ఇండ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఎక్కడ ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని పనులను వేగాంతంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఏ.నరసింహా రెడ్డి, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# సాంఘిక, బిసి, మైనారిటీ హాస్టళ్ల నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది

## - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్






**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా నాణ్యమైన ఆహారాన్ని అందించడంతో పాటు హాస్టళ్ల నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయదానికి అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఇబ్బంది కలగకుండా పూర్తి చర్యలు చేపడుతున్నామన్నారు. భూభారతిలో నమోద్కెన దరఖాస్తులను నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని కలెక్టర్ తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ దీప్తి కలెక్టర్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** వర్షాకాలంలో భారీ వర్షాల వలన ప్రజలు అ ప్ర మ త్త ం గా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. ఉరుములు, మెరుపులు వచ్చిన సమయంలో ట్రాన్స్ ఫార్మర్ల వద్ద గానీ, సెల్ టవర్ల వద్దగానీ, చెట్ల కింద గాని ఆశ్రయించ రాదని, విద్యుదాఘాతంతో ప్రమాదం సంభవించ వచ్చని తెలిపారు విద్యుత్ స్తంభాలను, స్టే వైర్ల ను తాకకూడదు. ఒక వేళ ఎవరైనా తాకి విద్యుత్ షాక్ బారిన పడ్డప్పుడు వారిని రక్షించడానికి విద్యుత్ ప్రవాహకాలైన లోహపు రాడ్లను ఉపయోగించకూడదని సూచించారు. చెట్ల కొమ్మలపై, వాహనాలపై, భవనాలపై తెగి పడ్డ తీగలు ఉన్నట్లయితే వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. పాత ఇండ్లు,శిధిలావస్థలో ఉన్న నివాసాలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. భారీ వర్షాలు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు,అత్యవసర సహాయం ,ఎటువంటి సమస్య ఎదురైనా కంట్రోల్ రూం నెంబర్ 08542-241165 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా :
పాన్‌గల్, పెబ్బేరు, ఖిల్లఘణపురం, కొత్తకోట, వీపనగండ్ల, వనపర్తి క్రైమ్, ఆత్మకూర్, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
9948271112